Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 8-11-1943 No. 183

315835

నాయకుల విడుదల చేయవలెను జాతీయ ప్రభుత్వం స్థాపించవలెను

ఇండియా - బ్రిటిషుసుద్దులు

నిక్కమైన భారత నాయకులను వేవెలుప్రభువు కలుసుకోవలెను

'రైనాల్డ్స్ న్యూస్' పత్రిక హెచ్చరిక

లండన్, నవంబరు 7:— వేవెలుప్రభువు ఈకార్యం సరిగా సాధిం

ఇండియాలో క్షామ బాధ నివారణకు చాలంటే ఇండియా జెయిళ్లలో పడియుండే గాను వేవెలుప్రభువు తీసుకొన్న ప లు నిజమైన భారతనాయకులతో మళ్లీ చర్చలు చర్యల మూలమున వారు బ్రిటను సత్కీర్తిని కాపాడేందుకు కొంత ప్రయత్నించారని రైనాల్డ్స్ పత్రిక యీదినం సంపాదకీయ వ్యాసంలో అభిప్రాయం వెలిబెను.

ఇండియా కేంద్రప్రభుత్వంగాని వైట్ హాలు అధికారులుగాని భారతదేశ దుర్భర పరిస్థితుల సమస్యను తగువిధమున పరిష్కరింపలేరని కామన్సు సభలో అమెరికాగారి ప్రసంగం మరొకనిదర్శనమనవచ్చును.

ఎమెరీవేరు వినిపించరాదు

క్షామపరిస్థితుల చర్చపై "డెయిలీ వర్కరు" విమర్శ

లండన్, నవంబరు 7:—

ఇండియాలో 30 యేండ్ల నాటినుండి ఆహారపదార్థముల ఉత్పత్తి పావువంతు తగ్గెనని అమెరికాగారే స్వతంత్రంగా తెలియపరచిన దానికంటె ఇండియాలో బ్రిటిషు పరిపాలనకు వేరే నింద అనవసరమని డెయిలీవర్కరు పత్రిక ఇండియా క్షామం విషయమై పార్లమెంటులో జరిగిన చర్చనువిమర్శిస్తూ వ్రాసెను

దేశములోగల వస్తుసంపదను పూర్తిగా సమకూర్చుకొని ప్రజల ఉత్సాహపూర్వక సహకారంబడయుటకు ఇండియాకు జాతీయ ప్రభుత్వం కావాలి. దీనిని అమెరికా అడ్డపెడుతున్నాడు. నిర్బంధితులగు నాయకులు తమ సిద్ధాంతాలు మార్చుకొనేవరకు వారిని వదలుటలేదని నిర్ధారణగా అతడు చెప్పియేయున్నాడు. వారు తమలో ఒకరితో నొకరు ఆలోచించుకొనుటకుకూడా అవకాశం యివ్వలేదు. భారతదేశం విషయంలో సర్వబాధ్యత బ్రిటిషు ప్రజలదై యున్నది. ఇండియాతో స్నేహసంబంధాలు శాశ్వతంగానుండాలంటే అమెరికా అలక్ష్యంచేసి భారతీయులను సంతృప్తిపరచుటకు పూనుట మనధర్మం.

భారత ఎసెంబ్లీలో ప్రభుత్వ ఓటమి

విరామతీర్మాన మంగీకరింపబడినది

న్యూఢిల్లీ, నవంబరు 8:—

బ్రిటనులో పర్యటనము గావించి భారతదేశ యుద్ధప్రయత్నపు విషయమై తెలియజెప్పుటకు తాను నియమించిన ఒక అధికారిని పంప ఇండియాప్రభుత్వమువారు నిర్ణయించియుండిరి. 'వివేక విరహితమగు' ఈ నిర్ణయము గావించిన ప్రభుత్వమువారి నభిశంసించుటకు నేడు ఎసెంబ్లీలో శ్రీ గోవిందదేశ్‌ముఖ్ గారు ప్రతిపాదించిన విరామతీర్మానము 43-39 వోట్లచే నంగీకరింపబడెను. సభలోనున్న కాంగ్రెసు సభ్యులు, ముస్లిమ్ లీగు, నేషనలిస్టు, ఇండిపెండెంట్లు మున్నగువారితో కలిసి ప్రతిపాదనకు అనుకూలముగా వోట్లిచ్చిరి. ప్రతిపాదనము నెగ్గినప్పుడు ప్రభుత్వ ప్రతికూలవర్గ సభ్యులు దీర్ఘముగా హర్షనినాదములను గావించి, 'రాజీనామానీయుడు' అని కేకలు వేసిరి.

బి. జి. హార్నిమన్ చిక్కితే అరెస్టు

'బాంబే సెంటినెల్' కోర్టు ధిక్కారంకేసులో తీర్పు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తుల నిర్ణయం

అలహాబాద్, నవంబరు 8:—

అలహాబాద్ హైకోర్టువారి అధికారం చలామణి కాగల ప్రాంతంలో గనుక 'బాంబే సెంటినెల్' సంపాదకులు బి. జి. హార్నిమన్ కాలుపెడితే, అరెస్టుచేసి వేయవలసిందని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరలను కోరడమే కర్తవ్యమని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు హార్నిమన్ కోర్టు ధిక్కారం కేసులో తీర్పుచెప్పారు.

హార్నిమన్ అరెస్టుకోసం అలహాబాద్ హైకోర్టు జారీ చేయించిన వారంటు చట్టవిరుద్ధమని బొంబాయి హైకోర్టు తీర్మానించింది. ఆ నిర్ణయం సరియైనది కాదని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు కోలిస్టర్, ఆల్సోప్ నేడు తమ తీర్పులో సాదరంగా తెలియచేశారు.

మొత్తానము ద్దాయి వ్రాతలు కోర్టు ధిక్కార పూరితమైనవనే న్యాయమూర్తులు నిర్ణయించారు.

మోడీ, సర్కార్ల ప్రకటన

కలకత్తా, నవంబరు 7:—

రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గ మాజీసభ్యులగు సర్ హార్మస్‌జీ మోడీగారును, శ్రీ సళినీరంజన సర్కారుగారును సమష్టిగా నొక ప్రకటన గావించుచు వేవెలుప్రభువు భారతదేశమునం దేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనమును తొలగింపవలెననియు, వెంటనే కాంగ్రెసునాయకులను విడుదలచేయవలెననియు, క్రిప్సుసూచనల ప్రాతిపదికపై జాతీయప్రభుత్వ మేర్పరుతునని బహిరంగముగా ప్రకటింపవలెననియు కోరుచున్నారు.

ప్రకటనలో మోడీ సర్కారుగార లిట్లు చెప్పుచున్నారు:—

సాధ్యమైనంతత్వరలో ప్రస్తుత ప్రతిష్టంభనమును తొలగింపవలెనని బ్రిటను, భారతదేశములలో చాలామంది కోరుచున్నట్లు తాను సంపూర్ణముగా గ్రహించియుండెననీ పిలిగ్రిమ్సునిందులో వేవెలుప్రభువు చెప్పియుండెను. ప్రతిష్టంభనమును తొలగించుటలోగల చిక్కులనుగూర్చి ఆయన ప్రస్తావించినను, సరియైన మార్గములో భారతదేశము నడుచునట్లు పోత్సాహము కలుగజేయుచో భారతదేశమునకు గొప్పదనే చేకూరగలదని ఆయన ఆశించియుండెను? భారతదేశము సరియైనమార్గ మవలంబించుటకు రాజప్రతినిధి ఎట్లు పోత్సాహ మొసంగదలచుచున్నాడు? భారతదేశమునందలి రాజకీయపక్షము లన్నిటికంటె పెద్దదగు కాంగ్రెస్ పక్షనాయకులను కాలపరిమితి లేకుండ చెరసాలలలో బంధించియుంచుటవల్లనా? యుద్ధము నిశ్చితమును అతిముఖ్యమునునగు ఘట్టమును ప్రవేశించినసమయమున యిట్టి పద్ధతి నవలంబించుటకు బలీయమగు కారణముండవలెను. కాంగ్రెస్‌వారు ప్రోత్సాహపరిచినట్లు ఆరోపించుచున్న వుద్యమమునకు వారు పశ్చాత్తాపము పెలిబుచ్చవలెనని కోరుట యిట్టికారణము కాజాలదు. ఇట్లుచేసినచో కాంగ్రెస్‌వారు స్వయముగా తమ నేరము నంగీకరించినవా రగుదురు. కాంగ్రెస్ ఉద్యమము చల్లారినది. అదితిరిగి తలయెత్తుననిగాని దానివలన ప్రజాశాంతికి భంగముకలుగు పరిస్థితు లేర్పడుననిగాని యెవ్వరును నమ్ముటలేదు. కనుక, అంతా సరిగానే జరుగుచున్నదనియు, యుద్ధనిర్వహణమునకు కావలసిన మనుష్యులు సామగ్రి లభించుచున్నదనియు ఇందుకుఅంతరాయము కలిగించు పనులుచేయుట తప్పనియు ప్రభుత్వమువారు తలచుచుండుటయే నిజమైన కారణమని మాకు తోచుచున్నది. కాని దేశప్రజలు మాత్ర మిట్లు తలచుటలేదు. మరల దేశములో అశాంతి ప్రబలునను కారణమున కాంగ్రెస్ నాయకులను యింకను చెరసాలలలో నుంచుట సరియైనపని కాదని వారు తలచుచున్నారు. కాంగ్రెస్ వారిని శిక్షించుటకు ప్రభుత్వమువా రిట్లు చేయుచున్నారని ప్రజలు తలచుచో అందుకు కారణము ప్రభుత్వమువారే. ఎటు చూచినను ప్రభుత్వమువారి పద్ధతి యెంతమాత్రమును సమర్థనీయముకాదు. యుద్ధము జరుగుచుండగా మరెట్టిపద్ధతి నవలంబింప వీలులేదని ప్రభుత్వమువారు చెప్పుచో ఉత్తరోత్తర భారత సమస్యా పరిష్కారము మరింత దుర్ఘట మగును. వివాదపడుచున్నవారిలో ముఖ్యపక్షమగు కాంగ్రెసువారు తమస్థితిని పునర్విచారించుకొను అవకాశ మొసంగనిచో రాజకీయప్రతిష్టంభన మెట్లు తొలగునో ఊహింప శక్యముకాదు. కనుక, ప్రతిష్టంభనమును తొలగించుటకు గైకొను చర్యలలో కాంగ్రెస్ నాయకులవిడుదల మొదటిదిగా నుండవలెను.

జాతీయ ప్రభుత్వము

ఇట్లు జరుగునని ఊహించినయెడల తరువాత జరుగవలసినపని యేమనగా, క్రిప్సు సూచనల ప్రాతిపదికపై జాతీయ ప్రభుత్వ

(4 పేజి చూడుడు)

ఫాస్టావ్ రష్యను సేనల చేతులలో పడినది

మాస్కో, నవంబరు 7:—

యుక్రేన్ రంగంలోవుండే రష్యనుసేనలు రైబల్కోగారి నాయకత్వాన ఫాస్టావ్‌పై భీకరమైన టాంకుయుద్ధమును జరిపిరి. జర్మనుల చేతులనుండి ఫాస్టావ్ పతనమై రష్యనుసేనలవశమైనది. కీవ్‌కు నైరృతిగ 4 మైళ్లదూరానవున్న ఫాస్టావ్ పెద్ద రైల్వేజంక్షను.

ఫాస్టావ్ ఆక్రమణతో కీవ్ ప్రాంతాల జర్మనుసేనను డ్రెవాయ్‌రాగ్ ప్రాంతాల సేనను కలిపే ముఖ్యమార్గము ఛేదించబడినది.

ఫాస్టావ్ విజయచిహ్నముగ మాస్కోలో నేటిరాత్రి ఫిరంగులు ప్రేల్చబడును. నిన్న రాత్రి కీవ్‌కు 20 మైళ్ల దూరాన వున్నదన్న సేన ఫాస్టావ్‌ను ఆక్రమించినదంటే 24 గంటలలో 20 మైళ్లు రష్యనుసేన ముందుకు నడచినదన్నమాట. డినీపర్ మలుపులోబ్జ మెంకొనుంచి క్రివాయిరోగ్‌కు తూర్పుతుపోయే రైలుమార్గానికి ఫాస్టావ్ రైల్వేజంక్షను మరి 70కు గ్రామాలనుగూడా రష్యనుసేనలు పట్టుకొన్నవి. వినిట్సా ఓడెస్సాలోవ్ లైను కలియుచోటు - వినిట్సామార్గము ఫాస్టావ్ మీదుగా పోవుచున్నది.

కెర్చి ద్వీపకల్పంలో పోరాటం

కెర్చి ద్వీపకల్పంలో రష్యను ఆగ్రసేనలు ముందుకు జొచ్చుకొని పోవుటకు పోరుచుముందంజవేయుచున్నవి. సెవస్టోపోల్‌కు పశ్చిమమున, నైరృతిన కొన్ని గ్రామములను పట్టుకొన్నవి. ఇతర ప్రాంతముల విమానములు వేగుచూచి వచ్చుట సాగుచున్నది. అచ్చటచ్చట ఫిరంగుల ధ్వనులు వినవచుండెను. నిన్న అన్ని రంగములలోనూ 219 జర్మను టాంకులు శిథిలములయ్యెను. 74 శత్రువిమానములు పడగొట్టబడెను.

జర్మనుల వెనుకంజ

కెర్చికి దక్షిణాన సోవియట్ సేనలు ఎల్‌స్టగిన్ ప్రాంతాన రక్షణస్థానాలను ఆక్రమించిరి. జర్మను తిరుగుదాడులను చాలవ ఎదిర్చిరి. డినీపర్ మలుపులో నైరృతి ప్రాంతమున జర్మనులు ఒకచోట టాంకుయుద్ధానంతరం ఒకప్రాంతము నాక్రమించిరి. గాని మరల మనసేనలు వారిని వెనుకకు కొట్టిరి. పగలంతయు 100 జర్మను టాంకులు భగ్నమయ్యెను. రాత్రి భీకరమగు పోరు జరిగెను. జర్మనులు వాసిల్‌కాల్‌కు ఉపసంహరించుకొనిరి. కాని రష్యను విమానములు వారికి విశ్రాంతి నివ్వలేదు. వాసిల్‌కాల్ మున్నగు ప్రాంతములను రష్యనులు పట్టుకొనిరి.

కీవ్ నగరంలో జర్మనుల ఘోరకృత్యాలు

రాయిటర్స్‌ప్రత్యేకవిలేఖరి ఇటుల వ్రాయుచున్నాడు:—కీవ్‌ను జర్మనులు వదలిపోవుటకు పూర్వము మంచినీటిసప్లయి చెరువున నాశనమొనర్చిరి. అందువల్ల దూరమునున్న నదినుంచి చేదలతోచేది ట్రక్కులో నీటిని తేవలసివచ్చుచున్నది. 86 గంటలుగ కీవునగరంలోని మంటల నార్పుచున్నారు. ప్రతిభవనము నందును గూడా జర్మనులు మందుగనుల నిడిరి. చుట్టుప్రక్కల పర్వతములను ముండ్లతీగెలతో బందోబస్తుచేసిరి. రెండేండ్లకాలమందును జర్మనులు అనేకమంది యూదులను చంపిరనియు తానొక్కడనే దక్కితిననియు ఒక యూదుడు తెలిపెను.

సోవియట్ యూనియన్ వార్షికోత్సవపు పండుగను రష్యాలో ఇంటింటా జరుపుకొంటున్నారు. ఇవాళో రేపో, ఏమాత్రం వీలున్న ప్రతికార్మికుడు సెలవు తీసుకుంటున్నాడు. మాస్కోనగరాన్ని మనోజ్ఞంగా జెండాలతోనూ చిత్రాలతోను, అలంకరిం

మాస్కో నిర్ణయాలు

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘం ఆక్షేపణ

ఆల్జీర్సు, నవంబరు 7:—

మాస్కో నిర్ణయానుసారం యూరప్ సమస్యల పరిష్కారానికి ఏర్పడవలసిన త్రైరాజ్య సలహాసంఘ నిర్ణయాలకు తాము బద్ధులుకావలసిన పనిలేదని ఫ్రెంచి జాతీయ విమోచన సంఘంవారు నేడు ప్రకటించారు

ఫ్రాన్సుతో సంప్రదించనిదే, జర్మనీ కదమచర బృందంలోని రాజ్యాలగతిని ఎవరు నిర్ణయించడం తగదని సంఘంవారి మతం.

లెబనాన్ స్వాతంత్ర్యం

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘప్రకటన తాత్పర్యం

బీరూట్, నవంబరు 7:—

లెబనాన్ రాజ్యాంగప్రణాళికను లెబనాన్ ప్రభుత్వం తనంతట తానే మార్చివేయడం ఫ్రెంచి జాతీయ విమోచన సంఘానికి రుచించలేదు. ఫ్రెంచిజాతీయ విమోచనసంఘం ఈ సంగతిని లెబనాన్ ప్రజలకు స్పష్టంగా తెలియజేసినది. లెబనాన్ సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధికి ఎంతమాత్రం ఆటంకం గలిగించవలెనని సంఘసంకల్పంకాదని విశద పరచబడినది.

జపానులో రష్యా వార్షికోత్సవం

సభలో జపాన్ మంత్రిద్వయం

లండన్, నవంబరు 5:—

సోవియట్‌రష్యా 26 వ వార్షికోత్సవ సందర్భంలో టోకియోలోని సోవియట్ రాయబార కార్యాలయంలో జరిగిన గొప్ప సన్మానసభకు అనేకమంది పెద్దలను ఆహ్వానించడమైనది. జపాను విదేశాంగ, ఆర్థిక శాఖామంత్రులు సభకు వచ్చియుండిరి.

ఆస్లో పురవీథులలో సంఘర్షణలు

నార్వేలో నాజీల హడావిడి

స్టాక్‌హోమ్, నవంబరు 8:—

నార్వే ప్రధాన నగరమైన ఓస్లో పురవీధులలో సంఘర్షణలు సంభావ్యమని భావించి, నాజీలు అందుకు సన్నద్ధులవుచున్నారని తెలియవచ్చినది.

అక్యాబ్‌పై దాడి

న్యూఢిల్లీ, నవంబరు 7:—

శనివారం రాత్రి మిత్రరాజ్యవిమానాలు అక్యాబ్‌పై దాడిచేసి చాలబాంబులను విసిరి వచ్చినవి.

చిన్‌కొండల ప్రాంతంపైకూడా మిత్రరాజ్యవిమానదాడులు జరిగినవి.

అక్యాబ్ దక్షిణాన జరిగిన మరికొన్ని దాడుల ఫలితంగా శత్రువిమాన స్థావరాలు అనేకం ధ్వంసమైనవి.

భారత శాసనసభ

రాజప్రతినిధి ఉపన్యసింపడు

న్యూఢిల్లీ, నవంబరు 8:—

భారత ఎసెంబ్లీ సభ్యులకు రాజప్రతినిధి ఈక్రిందిసందేశ మొసంగెను:—

నూతనరాజప్రతినిధి తనకు లభించిన మొదటి అవకాశము గైకొని, రెండుభారత శాసనసభల యెదుట నుపన్యసించుట ఆచారమైయున్నది. ఈ ఆచారమునకు భిన్నముగా చేయుటకు నేను నిశ్చయించితిని నవంబరు భారత శాసనసభా సమావేశములలో నేను ఉపన్యసింపను. ఇందుకు కారణము లేవనగా, (1) నా పూర్వీకులు ఏప్రెలులో పరిపాలనాధికారమును స్వీకరించుచుండుటచే, శాసనసభలలో నుపన్యసించుటకు పూర్వము దేశపరిస్థితులను బాగుగా తెలిసికొనగలుగుచుండిరి. నేను అధికారము స్వీకరించి మూడువారములైనను కాకపోవుటచే యట్టి అవకాశము నాకు కలుగలేదు. రెండవది, ఆహారసమస్యాపరిష్కారమునకు నేను నాశక్తిసామర్థ్యముల నన్నిటిని వినియోగింపవలసియున్నది. వెంటనే యిందువిషయమై నేను సమగ్రమైన ప్రకటనచేయ వీలగునని తోచుటలేదు. కనుక 1944 సం॥ బడ్జెటు సమావేశమైన తరువాత రెండు భారతశాసనసభలలోనుఉపన్యసింపనుద్దేశించుచున్నాను.

అవసరమైతే హాజరు కావచ్చు

కేంద్రశాసనసభ కాంగ్రెసు సభ్యుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 7:—

భారతదేశమునగల ఆహారపరిస్థితి యితర సూతన పరిస్థితులవల్ల అనవసరమని తోచినేకలలో కాంగ్రెసు సభ్యులు కేంద్రశాసనసభ సమావేశాలకు హాజరుకావచ్చునని డా॥ దేశముఖ్ గారి అధ్యక్షతన కూడిన 14 మంది అసెంబ్లీ కాంగ్రెసు సభ్యుల సభలో నిర్ణయము జరిగెను.

పార్టీ ఉపనాయకుడు శ్రీ యస్. సత్యమూర్తి, శ్రీ జె. హెచ్. గార్ల మరణములకు సభవారు విచారం తెలిపి సానుభూతి తీర్మానం గావించిరి. కార్యకర్తలు ఎన్నుకోటానికి మళ్లీ నవంబరు 15 వ తేదీని సమావేశమగుటకు నిశ్చయించిరి.

స్వతంత్రపక్ష సమావేశం

దేశమున గల తీవ్ర ఆహారకొరతను చర్చించుటకు తగినంత వ్యవధి అసెంబ్లీ కార్యక్రమంలో నొసగాలని ప్రభుత్వాన్ని కోరుటకు స్వతంత్రపక్షం యీ దినం సాయంత్రం హుసేన్ భాయి లాల్జీగారి అధ్యక్షతక్రింద సమావేశమై నిశ్చయించెను.

అవసరమైనపుడెల్లా అసెంబ్లీ సభకు కాంగ్రెసుపార్టీ హాజరయ్యేట్లు చేసిన నిర్ణయము విషయమున హుసేనుభాయి లాల్జీగారు సంతోషం ప్రకటించారు.

యూరోపియను పార్టీ నోటీసు

బెంగాలు క్షామ పరిస్థితుల విషయమై విచారణ జరుపుటకై ఒక కమిటీనియమించాలని కోరుతూ పండిత లక్ష్మీకాంత మైత్రాగారు నోటీసు యిచ్చిన తీర్మానానికి సవరణగా రాయలు కనిష్ఠమైనా నియమించాలని లేదా న్యాయవిచారణ కమిటీయైనా నియమించాలని కోరుతూ అసెంబ్లీ యూరోపియను పార్టీవారు నోటీసు యిస్తున్నారని తెలుస్తున్నది.

ట్రేడ్ యూనియనులకు రిజిస్ట్రేషను చేయు బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 8:—

ఇండియన్ ట్రేడ్ యూనియను ఆక్టును యింకను సవరించు బిల్లును నేడు భారతి ఎసెంబ్లీలో డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిరి. తొన్నిమరతులకు లోబడి ట్రేడ్ యూనియనులను నిర్బంధముగా రిజిస్టరు చేయుటకు బిల్లు యేర్పాటు చేయుచున్నది. ఇందువలన యేర్పడు బాగ్యలను గూడ బిల్లు నిర్వచించుచున్నది. ట్రేడ్ యూనియనులను శాసనపూర్వకముగా రిజిస్టరుచేయు సమయము వచ్చినపని బిల్లుయొక్క కారణములు, ఉద్దేశములలో తెలుపబడినది. ఏ మరతులపై ట్రేడ్ యూనియనులకు రిజిస్ట్రేషను యిచ్చెదరో బిల్లు స్పష్టపరచు చేయుచున్నది.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం

త్వరలో జరుగగలదని మైసూరుమంత్రినమ్మకం

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, నవంబరు 7:—

మైసూరు ప్రభుత్వ పబ్లికువర్క్సు మంత్రియగు జనాబ్ జె. యం. ఇమాం సాహేబుగారి గౌరవార్థము, బళ్లారిలో నిన్న మొన్న పౌరసభలు జరిగెను. పురపాలకసంఘమువారు నిన్న, వీరికి సన్మానపత్రమును సమర్పించుచూ, మైసూరునుండి బళ్లారికి రాయదుర్గం మీదుగా నూతన రైలుమార్గమును వేయవలెనని వేడిరి.

సన్మానపత్రమున కుత్తర మొసంగుచు, ఇమాంగారు బళ్లారిజిల్లాకు మైసూరు సంస్థానమునకు వున్న ఆర్థిక పరిస్థితులసామ్యములను గురించి ముచ్చటించిరి. తుంగభద్రానదిలో, మైసూరులోనున్న మలనాడు ప్రాంతములో అతివృష్టి అంతియూ, నిరుపయోగమై సాగరగతి అగుట విచారకరమనియు, కావేరీనదికి కృష్ణరాజపురం, మెట్టూరుల దగ్గర ఆనకట్టలు కట్టి ఆ నీటిని మద్రాసు మైసూరు ప్రభుత్వము లుపయోగించుట చేత, 4 లక్షల ఎకరములు నీటిసాగుక్రిందకు వచ్చినదనియు, అదేవిధముగా వివిధప్రభుత్వముల సహకారముతో తుంగభద్రాప్రాజెక్టు నిర్మాణముకూడ త్వరలో జరుగగలదని తామాశించుచున్నట్లు చెప్పిరి. మద్రాసు మైసూరులమధ్య జరిగిన తాత్కాలిక ఒడంబడిక త్వరలో దృఢపరుపబడి, ఆపై మద్రాసు హైద్రాబాదు ప్రభుత్వములు కూడ ఒప్పందమునకు వచ్చి, తుంగభద్రప్రాజెక్టును ప్రారంభింతురను తమ విశ్వాసమును ప్రకటించిరి.

'హితవాద' సంపాదకునిపై చర్య

ప్రభుత్వమువారు విరమించుకొన్నారు

న్యూఢిల్లీ, నవంబరు 6:—

బెంగాలుప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాజీనామానుగురించి 'హితవాద' పత్రికలో ప్రకటించబడినవార్త ఎక్కడనుండి వచ్చిందో తెలియజేయవలసిందిగా ప్రభుత్వంవారు చేసిన ఉత్తరువులోరకు పత్రికా సంపాదకులైన శ్రీ ఏ. పి. మణిగారు పైసమాచారాన్ని ప్రభుత్వంవారికి తెలుప నిరాకరించినందుకుగాను ప్రభుత్వంవారు సంపాదకునిపై చర్యనైకొనరనిన్నీ, ఢిల్లీలో జరిగిన సంప్రదింపులఫలితంగా ప్రభుత్వంవారినిర్ణయానికి వచ్చారనీ, త్వరలో ప్రభుత్వంవారీ విషయమై ఒక ప్రకటన చేయబోతారనీ యూనైటెడ్ ప్రెసువారు తెలుపుతున్నారు.

జాతీయ యువజనసంఘ నాయకుని అరెస్టు

కమూరు, నవంబరు 6:—

ఈనెల 5 తేదీ సాయంత్రం బెజవాడలో స్పెషల్ బ్రాంచి పోలీసువారు ఆంధ్ర రాష్ట్ర జాతీయ యువజనసంఘ నాయకులు భూపతి కోటేశ్వరరావుగారిని అరెస్టుచేసి నవర్నరుపేట పోలీసుస్టేషను లాకప్ లో వుంచారు. వీరు గత ఏప్రెల్ మాసంలో అరెస్టుకాబడి జూన్ నెలలో విడిచిపెట్టబడ్డారు.

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘప్రకటన తాత్పర్యం

బీరూట్, నవంబరు 7:—

లెబనాన్ రాజ్యాంగప్రణాళికను లెబనాన్ ప్రభుత్వం తనంతట తానే మార్చివేయడం ఫ్రెంచి జాతీయ విమోచన సంఘానికి రుచించలేదు. ఫ్రెంచిజాతీయ విమోచనసంఘం ఈ సంగతిని లెబనాన్ ప్రజలకు స్పష్టంగా తెలియజేసినది. లెబనాన్ సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధికి ఎంతమాత్రం ఆటంకం గలిగించవలెనని సంఘసంకల్పంకాదని విశద పరచబడినది.

Make Certain of FAMILY INCOME

OTHERWISE IT MAY HAPPEN THAT AFTER YOUR DEATH THE INCOME WILL CEASE, YOUR WIFE CHILDERN AND DEPENDANTS MAY BE REDUCED TO A PITIFUL STANDARD OF LIVING

Ruby LIFE POLICY HELPS YOU TO DO THAT

RUBY GENERAL INSURANCE Co., LTD

8, ROYAL EXCHANGE PLACE, CALCUTTA. PRINCIPAL OFFICE - 21, DARYA GANJ, DELHI

మద్రాసు ఆఫీసు : 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

వేలం

20 H P హార్సుబి ఆయిల్ ఇంజను (స్టవు) ఆర్డరులోనున్నది నెం 2 ధాన్యం వాల్లకు. 7 Ft సున్నం మిల్లు 10-11-43 బుధవారం మధ్యాహ్నం 2 గం॥కు వేలం వేయబడును

రవిప్రెస్, కాకినాడ

నోటీసులు

నా పెద్దకుమారుడైన పి చెన్నారెడ్డి అనువాడు 3 సం॥లనుండి స్థిరబుద్ధి లేక దుర్వినియోగము చేయుచున్నాడు ప్రజలదగ్గర కొన్ని బాకీలుకూడ చేసినటుల తెలిసినది కనుక అతడు చేసే బాకీలకు నాకైరాలకు నేనుకాని నాజాయంటు కుటుంబము కాని ఎంతమాత్రము బాధ్యులము కాము అని ప్రజలకు తెలియచేయడమైనది

పెర్గు వెంకటదర్మారెడ్డి,
దిన్నెదేవరపాడు గ్రామం, కర్నూలు తా॥

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
వాది — కె కొండయ్యచెట్టి
ప్రతివాది — షేక్ ఫరీద్ సాహేబు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా ప్రోనోటుతాఖీలు రు 30-12 0 లకు చేసిన పైదావాది 12-11-43 వ తేదీన ఉదయం గం॥ 11 లకు రెండవ కోర్టులో విచారణకు వాయిదా వేయబడినది

ఎస్ రామనాథ దవే,
వాదితరఫు అడ్వకేటు

ప్రకటనలు

ఎంపైర్ ఆఫ్ యిండియా లైఫ్ ఆఫీసు
త్యాగరాయనగరం, మద్రాసు

ఫ్లోరాసు బ్రాంచి, అసిస్టెంటు బ్రాంచి శెక్రటరి, త్వరలో సర్కారులందు పర్యటనమొదర్చి, ఏజన్సీల దరఖాస్తుదారులను, డిస్ట్రిక్టు అర్హతైజర్లకు అభ్యర్థులను సందర్శించెదరు వివరములు బ్రాంచి శెక్రటరీ గారినుండి తెలిసికొనవచ్చును

నేను నాభర్తగారైన వడ్డిసుబ్బయ్య గారి కుమారుడు రామయ్యగారిమీద వేసిన బెజవాడ డి॥ ము॥ కోర్టు O S. 7/43 రు దావాలో కోర్టువారు యిచ్చిన డిక్రీప్రకారం రామయ్యగారికి, తనఆస్తి అన్యాక్రాంతమ్ముజేసే హక్కులేదు మరిన్నీ ఆయన అనంతరం నేను జీవించినచో పదరు ఆస్తి సాకే సంపూర్ణహక్కులతో సంక్రమ్మియలాయన పదరు ఆస్తిమీద నాకు హక్కు యేర్పడియున్నది కాబట్టి నాభర్తగారితో వ్యవహరించువారు పై విషయములను గమనించుటకు యిందుమూలముగా, తెలియపరచుచున్నాను

బెజవాడ, 6-11-43 } వడ్డి పున్నమ్మ నిశాని

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా

విజయనగరం "ఎ", "బి" రాజాలతాలూకాయి దీనవను ఉదహరింపబడిన బంజరు భూములయొక్క సానహక్కు నజరానాకు 1-12-43 వ తేదిని కోటలో బహిరంగముగా యేలం వేయ బడును

గంట్యాడ	సర్వే 1/C		29—91
వెదురుపాడు	,, 95/A2		80—10
గోవిందపురం	,, 183		58—63
,,	,, 184		47—27
నెల్లిమర్ల	,, 39		63—35
			279—26

భోగట్టాలు వలయువారు హుజూరు రివిన్యూ ఆఫీసులోగాని రాజాఆఫీసులలో గాని తెల్సుకొనవచ్చును

(సం) కె ఎన్. అనంతరామన్,
ఐ సి ఎస్, యెస్టేటు కలెక్టరు

కావలెను

సిగరెట్లు యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి వ్యాకింగుకు 9 అ॥లు పంపుడు వీ. పి పి. గా పంపబడవు B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P B 330, LAHORE

గంటలపంచాంగం

స్వభాను నం॥ కార్తీక శు॥ ద్వాదశి 1943 నం॥ నవంబరు 9 మంగళవారం

మం॥ ద్వా ఉ 11-36 ఉ భా ఉ 11-49 వర్జ్యం రా 11-19 ల 12-51 కు.

శు॥ త్రయో॥ నవంబరు 10 బుధవారం

బు॥ త్రి ఉ 9-53 రేవ ఉ 10-46 వర్జ్యం తె 6-13 ల.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ కార్తిక శు॥ ఏకాదశి

సోమవారము

అమెరికా-ప్రపంచశాంతి

సంగ్రామానంతరము ప్రపంచ శాంతి రక్షణయందు అమెరికా, ఇతర "స్వతంత్ర" దేశములతో కలసి పనిచేయునని ప్రకటించుచు కోనలీగారు దెచ్చిన ప్రతిపాదన, యునైటెడ్ స్టేట్సు సెనెటు నందత్యధిక సంఖ్యాకులచే నామోదింపబడుటకు భసూచకము. అమెరికా ప్రపంచమునందెల్ల బలవత్తరమైన దేశములలో నొకటి. ప్రపంచ వ్యవహారములలో మంచికిగాని చెడ్డకుగాని, అమెరికా అభిప్రాయముల గుర్తించకుండ త్రోసివేయుట యే దేశమునకును సాధ్యముగాదు. గత మహాసంగ్రామమునందును, నేటి ప్రపంచసంఘర్షణయందును అమెరికావైఖరి, ఫలితముల నెటుల మార్చివేయగల్గుచున్నదో గమనించినవా రెవ్వరీ విషయమును కాదనజాలరు. అమెరికా మొదటినుండియు జాతీయసమితివంటి సంస్థమ జేసి, ప్రపంచమున ప్రజాస్వాతంత్ర్య సిద్ధాంతముల బలపరచి, ప్రతిజాతికిని న్యాయమును సమకూర్చుటకు తోడ్పడియున్నచో, ఇంత త్వరలో మరియొక మహాసంగ్రామము సంభవించి యుండెడిదిగాదు. అయినను, అమెరికా ఇంతవరకును అంతర్జాతీయ శాంతి రక్షణ సంస్థలయందు పాల్గొన నిరాకరించుచుండుటయు, ఇతర దేశములతో కలిసి కృషి సల్ప నిరాకరించుచుండుటయు, అంతర్జాతీయ వ్యవహారముల మరింత సందిగ్ధమొనర్చెనని అంగీకరింపక తప్పదు.

ఇపుడైనను కోనల్లీ తీర్మానము, బ్రిటనును మరికొన్ని అన్యజాతుల వారును కోరినంత విస్పష్టముగ నున్నదనుటకు వీలులేదు. 'సంపూర్ణ విజయము లభించువర కన్ని శత్రు దేశములపైనను సంగ్రామమును సాగించితీరవలెన'నియు, 'న్యాయమైనట్టియు గౌరవప్రదమైనట్టియు సంధిని సాధించుటకు మిత్ర రాజ్యములతో సహకార మొనర్పవలెన'నియు 'ప్రపంచమునందు రానిక్రమణల నిరోధించి శాంతిని రక్షింప సమర్థమగు అంతర్జాతీయ సంస్థను నెలకొల్పి పెంపొందించుటకు అమెరికా-తన రాజ్యాంగబద్ధమగు నిబంధనలచే విధింపబడిన కార్యవిధానము ననుసరించి- ఇతర 'స్వతంత్ర దేశములతో కలసి పనిచేయవలెన'నియు మాత్రమే ప్రకటించుచున్నది. రాబర్టు వాగ్నరు, క్లాడ్ పెప్పరు మొదలగు సెనెటరులు మిత్రరాజ్యములతో కలసి కృషిసల్పుట కింతకంటె వివరముగను స్పష్టముగను వాగ్దాన మొనర్చుటకు కొన్ని సవరణల దెచ్చిరి. కాని అవన్నియు గూడ నిరాకరింపబడెను. అనగా ఇట్టి అంతర్జాతీయ సంస్థ నిర్మాణమును, కార్యవిధానమును అమెరికా శాసనసభలలో మూడింట రెండువంతుల సభ్యులచే నామోదింపబడినగాని అమెరికాను బంధింపవు. గత మహాసంగ్రామాంత్యమున వర్సెయిల్సు బడంబడికను సెనెటునందధికసంఖ్యాకులే ఆమోదించిరి. కాని ఆ నిర్ణయము నిబంధనల ప్రకారము మూడింట రెండువంతుల సభ్యులసమ్మతి నందలేదను కాబ్బేరణము చేసి ఆచరణలోనికి రాలేదు. సెనెటు సభవారి పురుడు వాగ్దానమొనర్చిన సహకారము కార్యరూపమును పహింపవలెననిన యెడల ఈ నిబంధనను సంతృప్తిపరుపవలసియున్నది. ప్రతివిషయమునందును మిత్రరాజ్యము లిట్టి ఆమోదము నందగల్గుట సులభసాధ్యమగు పనిగాదు.

అమెరికాయందు దిటీవల జరిగిన రాష్ట్రీయ ఎన్నికలు గూడ అమెరికా వైఖరిని గురించి సంశయములు వధిక మొనర్చుట సహజము. రూజ్వెల్టు అధ్యక్షునికి ప్రతికూలమగు రిపబ్లికన్ పార్టీవారి యెన్నికలయం దత్యధిక సంఖ్యాకులుగ విజయమందిరి. రాబోవు వత్సరము జరుగు ఫెడరలు ఎన్నికలయందు గూడ-ఫలితము లిటులనేయుండునని అమెరికనులు భావించుచున్నారు. పబ్లికన్ పక్షము అధికారమునకు వచ్చుచో అమెరికా మరలతన 'ఐసోలేషనిజం' నకు మరలునని కొందరు భయపడుచున్నారు. కాని అట్టి భయమున కవకాశము గనుపింపదు. రిపబ్లికన్ పక్ష ప్రముఖులగు వెండెల్ విల్కీయును ఇతరులును గూడ అమెరికా ఇతర దేశములతో కలిసి ప్రపంచ శాంతి రక్షణ భారమును వహింపవలసియున్నదని స్పష్టముగనే పకటించుచున్నారు. వీరికిని రూజ్వెల్టునకును, ఈ విషయమున భేద మెద్దియు గనుపింపదు.

కాని అట్టి శాంతి రక్షణభారము వహించుటలో, పాలితదేశములకు స్వపరిపాలనాధికారము లభింపజేయవలెనని విల్కీగారి వాదము. కోనల్లీ తీర్మానముపై జరిగినచర్చ సమయమున రిపబ్లికన్ పక్ష సభ్యులిటులనే అమెరికా సహకారమునకు— ఇండియా కొరియా పాలస్థానము వంటి దేశములకు స్వపరిపాలనాధికారము నొసగుటను— ప్రధానమగు పరతుగా విధింపవలెనని కోరిరి. భారత స్వాతంత్ర్యమును గురించి బ్రిటిషు ప్రభుత్వము నుండి వాగ్దానము పొందింపజాలకపోయెననీ వీరు అమెరికా ప్రభుత్వ కార్యదర్శి యగు కార్డెలు హుల్లుగారిని గూడ తీవ్రముగ విమర్శించిరి. రూజ్వెల్టు ప్రభుత్వము అంతర్జాతీయవ్యవహారములయందు అందు ముఖ్యముగ బ్రిటిషు ప్రయోజనముల ప్రసక్తి వచ్చినపుడు—దృఢముగ వ్యవహరించుట లేదని మాత్రమే రిపబ్లికన్ పక్ష సభ్యుల ఆక్షేపణ. తామే అధికారమున నున్న యెడల, ప్రపంచశాంతి కితర దేశములతో నెక్కువ సహకార మొనర్చుటయె గాక, వివిధజాతుల స్వాతంత్ర్య హక్కులకొరకెక్కువ దృఢముగ కృషి సల్ప గలమని వారి అభిప్రాయము. ఇది బ్రిటనునందలి సామ్రాజ్యవాదులకు కొంత సంకటము గల్గింపవచ్చును. కాని ప్రపంచమున శాంతిరక్షణకు చాలవరకు తోడ్పడును.

కెనడా బొగ్గనులసమ్మె

నేడు ముగిసింది

అట్టావా, నవంబరు 6:—

ఆల్బెర్టా, బ్రిటిషు కొలంబియా రాష్ట్రాలలోని బొగ్గుగని పనివారలు సమ్మెమాని తక్షణం పనిలో చేరడానికి అంగీకరించారు. ఇటీవల అతి రోజులుగా వారు పనిలోకి వెళ్ళడంలేదు.

టర్కీని యుద్ధంలోకి దింపుటకు మిత్రప్రయత్నం

తొందరపాటు కూడదని టర్కీపత్రికల వ్యాఖ్యలు

కైరో, నవంబరు 7:—

బాల్కన్ రంగంలో ఇరువైపుల యుద్ధం ఆసన్నమవుతున్నది. యుద్ధపరిస్థితిలో కలిగే ఇట్టిమార్పుల ననుసరించి, సందర్భానుసారంగా టర్కీ తన స్థితిని పునర్విచారించుకుని, తటస్థవైఖరిని మానవచ్చునని ఒక అభిప్రాయము న్యాస్థితిలో వున్నదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి సూచిస్తున్నాడు.

కైరోలో టర్కీ, బ్రిటన్ విదేశాంగ మంత్రుల సమాలోచనలు ఈ తుణమునకు సహాయకములుగనే వుంటున్నవి.

టర్కీపత్రికల యుద్ధవిముఖత్వం

కైరో సంభాషణలపై వ్యాఖ్యానిస్తూ టర్కీ యుద్ధంలో దిగరాదనే టర్కీపత్రికలు 'వతన్' 'తక్వీర్ ఎఫ్కార్' ఘంటాపథంగా చాటుతున్నవి.

టర్కీ భాగ్యవిధాతలు టర్కీవారేననీ, టర్కీ శ్రేయస్సు నభిలషించే నిర్ణయములు వారువలెను, తొందరపాటుకూడదనీ 'వతన్' వ్యాఖ్యానించింది.

అకారణంగా యుద్ధంలోకి టర్కీ ప్రవేశించి రక్తం ప్రకటింపజేయడం ఇప్పటికైన నాశనంచాలక మరికొంత నాశనం జరిగించడం యెందులకని 'తక్వీర్ ఎఫ్కార్' సంపాదకీయం వ్రాశారు. యుద్ధంలోకి టర్కీని మిత్రమండలి ఆహ్వానించ జూచుచున్నదని విదేశీయ పత్రికలలో ప్రకటనైన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, టర్కీ యితరులమాటలు విని త్వరపడి నిర్ణయములకు రాకూడదని ఇస్తాంబుల్‌లోని ఇంచు మించు అన్ని పత్రికలు ప్రకటించినవి.

టర్కీ విదేశాంగ కార్యాలయ వాణి

కైరోసంభాషణలు మాస్కో నిర్ణయానంతరం జరిగిన సాధారణరాజకీయ సమాలోచనలే కాని ఇకరం కావని టర్కీ విదేశాంగ కార్యాలయ వాణి యనదగు పలుకబడి గల పత్రికారచయిత సాదక్ 'అక్షమ్'లో వ్రాశాడు.

నవంబర్ అయిదారు తారీకులలో బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్, టర్కీ విదేశాంగమంత్రి మెనెమెంజోగ్లు పరస్పరం స్నేహభావంతో కలిసి చర్చించుకున్నారని టర్కీప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది.

టర్కీ బ్రిటిష్ ఘంట్రులకు ఈజిప్టు రాజు సందర్శనము

కైరో, నవంబరు 7:—

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్, టర్కీ విదేశాంగమంత్రి మెనెమెంజోగ్లు, ఈజిప్టులోని టర్కీ రాయబారి, టర్కీలోని ఈజిప్టు రాయబారులకు ఈజిప్టు రాజు దర్శనమిచ్చాడు.

చైనా మధ్యభాగంలో ఘోరసంగ్రామం

అదనపు శత్రుబలాలచేరిక

చుంకింగ్, నవంబరు 6:—

చైనా మధ్యభాగంలో ఘోరయుద్ధం జరుగుచున్నది. జేసనిలో నడిచిన హుషే సంధియాత్ర అనంతరం ఇంతటిపోరు నుకెన్నడూ జరిగివుండలేదు.

టుంగ్ టింగ్ సరస్సుకు వాయవ్యదిశన అదనంగా 30,000 శత్రుసేన చేరివున్నది.

ఈ ప్రాంతంలో నూతనంగా గురువారం నాడు శత్రుజైత్రయాత్ర అరంభమైనది.

ఇప్పటికి పాహీలేవు నురికెండు పట్టణాలు కుంగ్ టాంగ్, నాన్‌టియన్ జపానీసేనల చేజిక్కినవి.

హాంకోవద్దనుంచి కనుక చైనాబలాలు దక్షిణదిశనవంచే, శత్రువుకు బహుప్రతికూలపరిస్థితి కలుగనుకుంది. అందుచేత చైనీయుల ఆక్రమణాన్ని భగ్నంచేసే నిమిత్తం, ముందుగా శత్రువే దండు చెడలివచ్చాడు.

శత్రుసేనల గమనం పశ్చిమంకంటె దక్షిణానికి ఎక్కువగా వున్నట్లు తోస్తుంది.

జేసనిలో జపానీయుల ఉద్యమాన్ని నాశనంచేసిన అమెరికన్ కిట్టిహాక్ విమానాలు తిరిగి శత్రుస్థావరాలను చితకగొట్టడం అరంభించినవి.

బర్మాసరిహద్దులో పోరు

బర్మాసరిహద్దులో శాల్వీన్‌నది పూర్వతీరం చైనావారి బలముగలిగివున్నారు. పశ్చిమతీరంలోని భాగం సైతం వారివశమైవున్నది.

యోంగ్స్ప్రేసు ఉత్తరప్రాంతంలో చైనాసేనల విజయం

యూంగ్స్ప్రేసు మధ్యప్రాంతంలో గట్టి పోరు జరిగిన తర్వాత సింటియెంగ్ పట్టణం తిరిగి చైనాసేనలవశమైనది.

పోప్ పీఠస్థానంపై బాంబుల ప్రయోగం

అందుకు కారకు లెవరని తర్జన భర్జన

లండన్, నవంబరు 7:—

రోమ్‌లోని పోప్ పీఠస్థానంపై శుక్రవారంరాత్రి బాంబులు పడినవి. వాటికాన్ (పోప్‌పీఠం) రేడియోలో, బెర్లిన్, రోమ్ రేడియోలద్వారా ఈ వార్త నల్లడైనది.

జర్మనీకి స్విట్జర్లండుకు సరిహద్దు ప్రాంతంలోని ఒక చిన్న రాజ్యంలో పోప్ తలదాచుకొనడానికి స్థలం ఇస్తానని హిట్లర్ కబురుచేశాడట. కాని రోమ్‌నగరం వీడి వల్లనని పోప్ పట్టుపట్టి వున్నాడు.

వాటికాన్ తాటస్థ్యాన్ని గమనించక, దానిపై బాంబులవిసురుడు అక్రమమని పోప్ ఆక్రందనం.

ఇంతకూ బాంబులను ఎవరువేసిందీ తెలియరాదు.

మిత్రరాజ్యవిమానాలు చెయ్యనేలేదని మిత్రబలాధిపతులు అంటున్నారు. శుక్రవారంరాత్రి వల్లిన విమానాల చర్యల నన్నిటిని పునఃపరిశీలన చేయగా, మిత్రపైమానికులు నిర్దోషులని తేలిందట.

స్వతంత్రంగా పోప్ ఇందువిషయమై ఒక వివారణను ఏర్పాటుచేయిస్తున్నాడు.

ఈ తరుణం మించితే జపాన్ కిక మోక్షంలేదు

నానాటికి శత్రుబలం సన్నగిలిపోతున్నది

జపాన్ నౌకాబలసమీక్ష

లండను, నవంబరు 7:—

జపానుకు డిస్ట్రాయరు నౌకల తగ్గుదల భాగా ఏర్పడిందనీ క్రూయిజర్ నౌకలపరిస్థితి అభివృద్ధి చెందలేదనీ రాయిటరు ప్రత్యేక విలేఖరి అభిప్రాయం.

మిడ్వేయుద్ధం తర్వాత శత్రు విమాన వాహకనౌకలు అధికం కాలేదు.

యుద్ధానికి పూర్వం తయారవుతున్న యాడు యుద్ధనౌకలను మాత్రం జపాన్ తొలగా బలాలలో చేర్చింది.

ఇదే నా తాత్పర్యం

మంగళవారంనాడు బూగెన్‌విల్లీలో కలిసిన నష్టం, రాబాల్‌హార్బర్‌లో జరిగిన విధ్వంసం లెక్కవేస్తే మిత్రమండలికి గొప్ప నౌకావిజయం కలిగిందని చెప్పవచ్చునని రాయిటర్ విలేఖరి అంటున్నాడు.

ఇదే సమయం

శత్రువు నౌకాబల ప్రయోగంచేసి ఏమైనా కొంచెం బాధించదలచితే ఈ సమయంపోతే మరికలాభంలేదని 'డెయిలీహెరాల్డ్' వ్యాఖ్యానించింది.

యుద్ధనౌకలతో యుద్ధనౌకలు ఎన్నాళ్లు పోరుసల్పినా అది ఎటూ తెగులేవిషయం కాదు. శత్రువు నౌకాబల ప్రయోగం తగ్గిలస్యం చేసినకొలదీ, మరింత బలహీనపడిపోతాడని ఆ పత్రిక అభిప్రాయం. క్రమేణ ఇటలీ నౌకాబలం వలె జపాన్ నౌకాబలానికి సైతం అంగ నిర్మాణం లోపభూయిష్టమై పోయింది.

రాబాల్ దెబ్బ

రాబాల్‌పై మిత్రబలాలు తీసింది భలే దెబ్బ. న్యూగినీ, సోలమన్స్ దీవులకు మధ్య శత్రు స్థితి బలహీనమైపోయింది.

బకు సంకట పరిస్థితి

ఇప్పుడిక తమపై మిత్రబలాల దెబ్బ యెక్కడపడేదీ తెలియకుండా వున్నది. జపానుకు సోలమన్సు దీవులకు మధ్య సంబంధం తెగిపోయినా పోవచ్చునని శత్రువు భయపడుతున్నాడు.

భారతశాసనసభ ప్రారంభము

న్యూఢిల్లీ, నవంబరు 8:—

భారత శాసనసభ సమావేశము నేటి ఉదయము సర్ అబ్దుర్ రహీంగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను. నాల్గు సంవత్సరములు గైర్ హాజరైనమీదట కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదిమంది నేటి సమావేశమునకు హాజరైరి. సర్దార్ మంగళసింగుగారు మొదటిప్రశ్న వేసినప్పుడు సభ్యులు కరతాళధ్వనులు గావించిరి. ప్రశ్నోత్తరములైన తరువాత సభలో ఉపన్యసింపజాలనందుకు కారణములు తెలుపుచు రాజప్రతినిధి సభవారికి పంపిన సందేశమును సభాధ్యక్షుడు చదివెను.

పబ్లిసిటీ కమిటీ

న్యూఢిల్లీ, నవంబరు 7:—

ఇండియా ప్రభుత్వ ప్రచారశాఖ పబ్లిసిటీ సలహాసంఘంయొక్క మూడోరోజు సభ నేటితో ముగిసెను. అధ్యక్షుడు సర్ సుల్తాన్ అహ్మదుగారు సభ్యులు తెలిపిన అమూల్యమైన సూచనలకు వందనములు తెలిపి కమిటీ సభ ఎక్కువసార్లు జరగాలని పలువురు సభ్యులు తెలిపిన సూచన విషయమై ఆలోచన జరగునని యును చెప్పిరి.

బెంగాలు క్షామనివారణ: మిలిటరీవారి సహకారం

ప్రధానసేనాని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8:—

బెంగాలులో క్షామబాధ తగ్గించుటకు మిలిటరీవారు రేరీతిగా సహాయపడుచున్నారనే వివరాలను జనరలు సర్ క్లాడ్ ఆచిన్లెక్ గారు పత్రికాప్రతినిధుల సభలో తెలియజేసిరి. ఈ పనికిగాను కొన్ని వేల సైనికులు కొన్ని మోటారుదళాలతో నియమింపబడినట్లును, సంఖ్యావివరాలు మిలిటరీ కారణాంశల్లో తెలుపకూడదనియు నుడివిరి. బెంగాలులో నుండే సైనికులు తమ పనులను ప్రారంభించారు. కొన్ని యితరసేనలు అక్కడికి పోవుచున్నవి. నిన్న మొదలు ప్రతిరోజు కలకత్తానుండి జిల్లా ప్రదేశాలకు 2000 టన్నుల ఆహారము రవానా కాగలదని ఆశిస్తున్నాను. నవంబరు 13 వ తేదీనుండి ప్రతిరోజు 150 టన్నుల ఆహారము ఎక్కువగా క్షామబాధనుండే మున్నూరూరువంటి జిల్లాలకు పోవుచున్నది. సైనికులు అక్కడచేరే ఆహారమును పంచుచున్నారు. లారీలనుండి సామగ్రి చోరీ పోకుండా కొందరు సైనికులు కాపలా యున్నారు. 'బెంగాలు ప్రజలకు ఆహారం' అను వాక్యాలు లారీలమీద బెంగాలీ ఆంగ్ల భాషలలో కలవు.

మిలిటరీవారు యీపనిని కనీసం మూడు నలలు చేయవలసియుండును ఆహారపదార్థములు సమకూర్చే విధానంతో మిలిటరీ వారికెట్టి ప్రసక్తిలేదు. వాటిని ఆయా స్థలాలకు తీసుకొనిపోయి పంచుటలో మాత్రమే వారు తోడ్పడెదరు.

సాధ్యమైనంతవరకు మిలిటరీవారు వైద్యసహాయంకూడా చేయగలరు. ఆహారము పంచేపనియే చాలా కష్టమైనది. బెంగాలు తీరూరు బరిస్సాలందు మిలిటరీకి సంబంధించిన పనులుచేసే కార్మికులకు మిలిటరీ వారే తిండిపెట్టుచున్నారు. బెంగాలులోనే 50 వేల పురుషులు స్త్రీలు పిల్లలు యీవిధముగా పోషింపబడుచున్నారు. కొందరు భారతీయ సైనికులు త్యాగబుద్ధితో తమ ఆహారపు వులను కొన్నింటిని క్షుధార్థులకు గానమిస్తున్నారు. అని ఆచిన్లెక్ గారు చెప్పిరి.

బెంగాలు క్షామం

నిన్న 69 చావులు

కలకత్తా, నవంబరు 7:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 134 క్షామబాధితులు చేర్చబడిరి. అట్టివారిలో 69 మంది చనిపోయిరి. 55 మందిని వదిలివేశారు.

అసెంబ్లీ ముస్లింలీగుపార్టీ విరాళం

అసెంబ్లీ ముస్లింలీగు పార్టీ బెంగాలు క్షుద్బాధితుల సహాయార్థం రూ 1000 విరాళమును జిన్నాగారి పరముచేయుటకు నిశ్చయించెను.

నిస్సహాయులగు క్షామబాధితులను పంపివేయరాదు

నిస్సహాయులను క్షామబాధితులను నిర్బంధముగా కలకత్తానుండి పంపివేయరాదని బెంగాలు మహిళా ఆత్మరక్షకసమితి రాష్ట్రకార్యదర్శి జిల్లాకార్యదర్శులు కోరుతూ బెంగాలు ప్రభుత్వమును కొక విన్నపం చేసినారు. కొందరు క్షామబాధితులు భయపడి గ్రామాలకు పారిపోతున్నారు. వారక్కడ యేప్రమాదానికైనా పాలుకావచ్చును. కొన్ని తిండిలేని కుటుంబాలసభ్యులకు నిర్బంధముగా జరిగే ఎడబాటును శాంతుబ కష్టముగానున్నది అట్టి ఎడబాటు కలుగకుండుటకు అనేకులు పంతెనలు మున్నగు మరుగుస్థలాలలో దాగుకొన ప్రయత్నిస్తున్నారు. ఈ రీతిగా నిర్బంధపద్ధతిని నిస్సహాయులగువారిని పంపివేయుట పొడికాదు. వారికి యథోచితంగా సహాయపడుటకు ప్రయత్నించాలే గాని ముట్టిపని అమానుషమైనదని కార్యదర్శులు తెలిపియున్నారు.

డా॥ గోపీచందు భార్గవా

పెరోలుమీద విడుదల

లాహోరు, నవంబరు 7:—

పంజాబు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ మాజీనాయకుడు డా॥ గోపీచంద్ భార్గవాగారిని ఆరోగ్యకారణాల వల్ల 3 మాసాల పెరోలుమీద అధికారులు యీవారళ లాహోరుజైలులనుండి విడుదల చేశారు. వారు విడుదలకాగానే హిస్సారు మునిసిపలు ఆవరణవదలి పోరాదని వారికి దేశరక్షణనిబంధనల క్రింద ఉత్తరువు పోలీసులు జారీచేసిరి.

మంత్రులు సర్దారు బలదేవసింగు, సర్ మనోహరలాలుగార్లు లాహోరు జైలులో నబ్బుగానుండిన డా॥ భార్గవాగారిని నిన్న చూచిరనియు ఆతరువాతనే పంజాబు ప్రభుత్వంవారు వారిని 3 నెలల పెరోలుమీద విడుదల చేశారనియు తెలుస్తున్నది.

వార్తావళి

ఆంధ్రమహాసభాధ్యక్షులు విజయనగరం మహారాజకుమార్ గారికిన్నీ, ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారికిన్నీ, 'సింధు అజ్జ్వర్' పత్రికా సంపాదకులు శ్రీ కోటంరాజు పున్నయ్యగారికిన్నీ ఢిల్లీ ఆంధ్రులు నవంబరు 7 తేదీన సన్మానమిచ్చారు. ఆంధ్రమహాసభ ఉపశాఖ నొకదానిని ఢిల్లీలో నెలకొల్పవలసిందిగా సర్. విజయగారికి సూచించారు. ఆంధ్రమహాసభయొక్క రాజకీయ సాంఘికాశయాలు నెరవేరటంకోసం పైసూచన అవశ్యకర్తవ్యమేనని సర్. విజయగారు సమాధానం చెప్పారు.

* * *

బొంబాయికి 4490 మైళ్లదూరంలో ఒక గొప్ప భూకంపం సంభవించినట్లు కొలాబా పరిశోధనాలయంలో 6 వ తేది మధ్యాహ్నం 3-12 నిమిషాలకు కనుగొనబడింది. జపాను పరిసరాల్లో జరిగివుంటుందని తెలుస్తున్నది.

* * *

మదరాసులో పప్పుధాన్యాల స్థితి చెనగటికంటె అభివృద్ధి చెందటం చేత 15,000 టన్నులను ఇతర రాష్ట్రాలకోసం మదరాసు యిచ్చివేస్తున్నట్లును, బెంగాలు మొదలైన ఇతర రాష్ట్రాలిందువల్ల లాభం పొందవచ్చునని తెలుస్తున్నది.

* * *

శ్రీమతి సరోజినీనాయుడుగారికి జబ్బుచేసింది లగాయతు మొన్న 6 తేది మాత్రం ఒక బహిరంగసభలో పాల్గొన్నారు. యిలాంటి స్థితిలో శరీరాయాసం ఏమాత్రం పనికిరాదని డాక్టరులు సలహా యివ్వటంవల్ల మరి కొంతకాలంవరకు శ్రీ సరోజినీ దేవిగారు ఇతర కార్యక్రమాలను నిర్వహించరాదు కున్నారు.

* * *

కేంద్ర శాసనసభయొక్క ఆహారసంఘము న్యూఢిల్లీలో నేడు గౌ॥ సర్ శ్రీనివాసప్పగారి అధ్యక్షతను జరిగింది. ఆహారధాన్య సంఘంవారి నివేదికను గురించీ, అందుపైన ప్రభుత్వంవారు పుచ్చుకొన్న చర్యను గురించీ చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

* * *

విక్రమశకంయొక్క దశసహస్ర వార్షికోత్సవ సందర్భంలో ఏతత్సౌవరక చిహ్నం అఖిలభారత విక్రమ పరిషత్తువారు కాశీలో విక్రమ లలితకళా మహావిద్యాలయము అనే సంస్థను స్థాపించబోతున్నారు. ఇందుకుగాను ఇప్పటి కప్పుడే రెండు లక్షలకుపైగా నూలు చేయబడింది.

* * *

న్యూఢిల్లీలో కమ్యూనిస్టు పక్షంవారు రష్యను విప్లవం యొక్క 26 వార్షికోత్సవాన్ని జరుపుతూ నిన్నటిరోజున గాంధీ మైదానంలో సభచేశారు. మార్షల్ స్టాలిన్, రెడ్ ఆర్మీ, రష్యను ప్రజలను అభినందిస్తూ తీర్మానాలు చేశారు.

* * *

సర్ హసేన్ సుహ్రావార్డీగారు ఇండియా నుకు గాను బయలుదేరి నిన్న కయిరో చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద కేకీగారు వీరిని అభ్యర్థించారు.

* * *

దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమీషనరుగారైన సర్ షాఫత్ అహమ్మదుఖాన్ గారికి ఆలహాబాదు పత్రికారచయితల సంఘంవారు నిన్న విందుచేశారు. సాయంత్రం సర్ షాఫత్ గారు ముస్లింహాస్టలులో విద్యార్థులసభలలో ఉపన్యసించారు.

* * *

కలకత్తాలో 6 తే రాత్రి గార్డెన్ రీచ్ ప్రాంతంలో రు 46 వేలు దొంగిలించబడ్డది. ఈ సందర్భంలో ఒక్క వ్యక్తి అరెస్టుచేయబడినాడు.

చలిజ్వరానికి మందు

అనేకజిల్లాలలో చలిజ్వరము తీవ్రముగా నున్నట్లును, మరణములుకూడా సంభవించుచున్నట్లును వార్తలు వచ్చుచున్నవి. స్వయినా దొరకుటలేదు. దొరకినను సరిగా పనిచేయుటలేదు. ఆయుర్వేదములో అనేక చికిత్సలుకలవని చాలమందికి తెలిసినవిషయమే. మాఅనుభవములో మిక్కిలి చక్కగా పనిచేయుచున్న ఈక్రింది ఔషధముల ఉపయోగములను రు. 0-1-6 పోస్టుటీటి పంపినవారికి పంపగలము. గ్రామములలో చేసుకొనవచ్చును. అర్జెంటుగా కావలసినవారు మాకు వ్రాసినయెడల వెంటనే వి. పి. గా పంపగలము.

అన్నిఔషధములకు పోస్టేజి వేరు.

1. అర్కాదివటి-50 మాత్రలు రు. 0-8-0
2. సుమాల్యాదివటి-50 మాత్రలు రు. 0-8-0
3. శీతాంశురసము-50 మాత్రలు రు. 1-0-0
4. పంచతిక్తక్వాథచూర్ణం 4 ఔ॥ ,, 0-8-0
5. సుదర్శనచూర్ణం 4 ఔ॥ ,, 1-0-0

ఈ మందులను ఉపయోగించేవిధానము మందులతో పంపబడును. వైద్యులద్వారా వచ్చు ఆర్డరులకు రూపాయికి 0-4-0 కమీషను యివ్వబడును.

డాక్టరు ఆచంట లక్ష్మీపతి,
బి. ఎస్; ఎం. బి; సి. యమ్; ప్రపత్తి - ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్ - మేనేజింగు డైరెక్టరు-సర్కులు మైదానం, గవర్నరుపేట బెజవాడ అని వ్రాయవలెను.

శ్రీ॥ శ్రీ॥ కోడూరు శ్రీరాములుపంతులుగారు

గుడివాడలో సంస్మృతిసభ

గుడివాడ, నవంబరు 6 —

సుప్రసిద్ధ నటశేఖరులైన స్వర్గీయ కోడూరు శ్రీరాములుపంతులుగారి స్మారకార్థము గుడివాడపౌరులు నిన్నటిదినం గౌరీశంకరహాలులో గొప్పసభ జరిపిరి - ఈ సభకు ఆంధ్రనాట్యకళాపరిషత్ అధ్యక్షులు శ్రీ డి వి సుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి

శ్రీ పంతులుగారికి సన్మాన మొనర్చుటకై ఏర్పడిన ఆహ్వాన సంఘాధ్యక్షులను శ్రీ పుప్పలూరి ఆదినారాయణమూర్తిపంతులుగారిని సన్మానించుటకు శ్రీరాములుపంతులుగారిని సన్మానించుటకు గావింపబడిన సన్నాహ మంతయు స్మారకగ్రంథకూడైనవళమున వినియోగింపబడవలసినచ్చుట విచారకర మనియు, వారి నాట్యకళావైదుష్యము కేవలము రంగస్థలినేగాక నిత్యజీవితమునందుసైతి ముట్టిపడుచుండెడి దనియు, స్థల, కాలనియమము లేక నిరంతరము కళాప్రచార మొనర్చెడివారనియు జెప్పి పారిజీవితసంగ్రహమును నివేదించిరి

అనంతరము కార్యదర్శి శ్రీ పెయ్యేటి వెంకట్రావుపంతులుగారు నివేదికను సమర్పించుచు ఆహ్వానసంఘమువారు యీ సభా సందర్భమున గావించినకృషిని వివరించిరి

అధ్యక్షుని వ్రశంస

అధ్యక్షులు ప్రసంగించుచు పంతులుగారి నాట్యకళోద్ధతిని వీక్షించుభాగ్యము తమకు గల్గుగ లేదనియు, అయినను వారి నాట్యభంగిమలు విశేషత్వమును వినియుండి వారినే గురుతుల్యులుగ భావించి వారు పెట్టిన ఒరవడినే దిద్దుకొనుచు కళాసేవ నొనర్చుచున్నామనియు, వారు మాయామర్మములు నెఱుగని సత్యకాలపునటు లనుటచే, అమరులు, సన్మానసంఘమువారిచో పోటీచేసి దేవసభలో సన్మానించుటకు ఒకరోజుముందే వారిని గొంపోయి యుండిరనియు చెప్పిరి

చిత్రపట ఆవిష్కరణము

ఆయన వేణుగోపాలంగారు ఉచితముగ వ్రాసియిచ్చిన శ్రీరాములుగారి చిత్రపటమును అధ్యక్షులు ఆవిష్కరణ మొనర్చిరి

పిమ్మట శ్రీ శివలెంక పున్నయ్యపంతులుగారు ఉపన్యసించుచు యీప్రాంతములందలి ఆంధ్రనాట్యకళాచరిత్రమును అవిష్కరించిరి

సుమారు పేబదివత్సరముల క్రిందట మహారాష్ట్ర నాటకసంఘమువారు ధార్వాడ కంపెనీ యీ ప్రాంతముల ప్రదర్శనముల గావించినప్పటికో బందరు, గుంటూరు, గుడివాడపట్టణములలో నాటకసంఘము లేర్పడెనన్నయ్యు, గుడివాడలో రంగస్థలిని నిర్మించినవారిలో శ్రీరాములుగారు ప్రప్రథమ్రేణికి చెందినవారనియు, గద్యలో బాలప్రకటన, ఉచ్చారణ సౌష్ఠవ, సౌలభ్యములు వీరి సొత్తనియు, పీనికిదీడు వారి శరీరసంపదయు వన్నె గూర్చెననియు జెప్పిరి

శ్రీపాటిబండ్ల మాధవశర్మగారు, ఉప్పులూరి మల్లికార్జునరావుపంతులు, కరెడ్లపాడు రామయ్య, కోగూరు శేషశాయి, కేతవరపు లక్ష్మీనరసింహారావు, డా॥ ముదునూరు నరరాజు, చిట్టాప్రగడ మృత్యుంజయపార్థసారథిగారలు శ్రీరాములుగారి సుగుణములను కళాప్రావీణ్యమును గూర్చి యుపన్యసించిరి

శ్రీ కలళపూడి శ్రీపాలంపంతులు, కృత్తివెంటి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి శివరావుపంతులుగారలు ప్రశంసాపద్యముల రచించి చదివిరి ఆయాత్రి శ్రీరాములుగారి పేర ఎనిమిదిసంవత్సరములక్రిందట స్థాపింపబడిన శ్రీరామవిలాససభవారు 'చంద్రగుప్త' నాటకమును ప్రదర్శించిరి నాటకాంతమున శ్రీ డి వి యల్ నరసింహారావుగారు సంస్మృతిసభాకార్యక్రమమును సమాప్తి చేయుదు సుపన్యసించిరి శ్రీ పెయ్యేటి వెంకట్రావుపంతులుగారు ఎల్లరకు వందనముల నర్పించిరి ఆజవాడ బందరు రాజమహేంద్రవరము మొదలగు స్థానములనుండి కళాభిమానులు విచ్చేసి సభాకార్యక్రమము నందు బాల్గొనిరి (స్వ వి)

బరిస్సా ఔమబాధితులు

పాఠశాలలలో శీతాకాలమున వసతు లేర్పరుపవలెను

శ్రీ సంతానంగారి సూచన

(మా విలేఖర్లులవద్దనుండి)

బరంపురం, నవంబరు 5 —

గత్తదినమ్ము కేంద్రశాసనసభ్యులు శ్రీ కె సంతానంగారు ఘుచ్చిటకి వచ్చి ఔమబాధితుల కేంద్రములను, ఉచిత భోజనశాలలను పరిశీలించిరి అప్పటికి సుమారు 1,500 మంది కంజిలోసం అచ్చట తిరుగాడుచుండుట వారు స్వయంగ చూచారు శ్రీ కె చెన్‌కమిటీ సభ్యులచే వారు గంజాంజిల్లా ముఖ్యంగా బరంపురంలోని ఔమను, ఏ తన్నివారణో పాయములు, శ్రీ కిచిన్న వగైరా విషయముల భోగట్టా తెలుసుకొని కొన్ని సూచనలు గావించిరి

ఈపరికి ఔమంచే చనిపోయిన వారి సంఖ్య తెలుపలేందని వారు కోరగా చైర్మేనుగారు గత 3 మాసములలోను 126 మంది చనిపోయిరనియు, కాని వీరంతా ఔమంచేతనే చనిపోయారు అని నిర్ధారణగా చెప్పడానికి ప్రత్యేకమైన ఋజువులేదని చెప్పారు

"చలికాలం ప్రారంభం అవడమే తడవుగా యీఔమ బాధితుల సంఖ్య అసంఖ్యాకమైపోతుంది గనుక ఘ్యునిసిపలు పాఠశాలలు క్రిస్మస్‌కు పూర్వము, తర్వాత కొన్నాళ్లు మూసివేయుటయో లేక ప్రత్యేకంగా షెడ్సుకట్టి అందులో పాఠశాలలు నిర్వహింపబడేటట్లో చేసి ఆశీతకాలం అంతా యీ ఔమపీడితులకు అసలు స్కూలు ఆవరణలో తలదాచుకొనుటకు అవకాశము కలిపించవలెనని" సంతానంగారు హెచ్చరించిరి

వెనుకొండకు 2240 సజ్జల బస్తాలు

వెనుకొండ, నవంబరు 5 —

ఇవటికి నిన్నటిదినం మార్యగోవానుండి ఎజ్జు (డెక్కా సజ్జలు) 2,240 బస్తాలు 14 రైల్వే వాగనులలో వచ్చినవి ఇన్ని బస్తాలు పట్టు పెద్దకొట్టు యేదియు లేనందున, "గగన మహాల్" భవనమున ఈ బస్తాలు వుంచబడినవి ఈ సజ్జలమ రూ పాయ కు 5½ శేర్లువంతున అమ్మబడెనని ప్రభుత్వమువారు వుత్తర్వు యొసంగియున్నారు

గడచిన ఏప్రిల్ నెలయందు యీ తాలూకా ఔమనివారణ కేంద్రములకును, బీద ప్రజలకును సజ్జలు కావలసియున్నవని, ప్రభుత్వమువారికి స్థానికాధికారులు నివేదింపగ ఈ ధాన్యం ఇప్పుడు వచ్చినదని తెలియుచున్నది ఇప్పుడు రాసులు, జొన్నలు, రూపాయకు 7, 8, సేర్లు మరి॥ యిమ్మని అన్నప్పుడు, సజ్జలు 5½ శేర్లువంతున అమ్ముట సాధ్యమగునదనియు, సరియైన వెల నిర్ణయించవలెననియు ప్రభుత్వము వారి స్థానికాధికారులు సూచింపగలనియు ఉత్తర్వు వచ్చినవెంటనే అమ్మబడగలయు తెలియుచున్నది

ఒరిస్సా వీదలకు వస్త్రసహాయము

సామర్లకోట, నవంబరు 5 —

ఒరిస్సాలో నిరుపేదలకు వస్త్రసహాయం నిమిత్తం సామర్లకోట తూర్పుగోదావరి జిల్లా దీనకారుణ్య సంఘమువారున, సామర్లకోట శ్రీ యెండ్రు సత్తిరాజుగారును మరొకొందరును కలసి కాకినాడలో యింటింటికి వెళ్లి సుమారు 400 బట్టలు వసూలు చేసిరి

తాపేశ్వరంలో డా॥ భాస్కరరావుగారును వారి స్నేహితులును కలసి గ్రామంలో యింటింటికి వెళ్లి బట్టలు ప్రోగుచేసిరి

గుంటూరుమండల అర్చకమహాసభ

తెనాలి, నవంబరు 5 —

గుంటూరు మండల అర్చక మహాసభ శ్రీ చావలి బాలసుందరరావుగారి అధ్యక్షతను జరిగి జిల్లాలోని వివిధ తాలూకాలలో అర్చకసంఘముయొక్క ఆదర్శములు ప్రచారము గావించుటకుగాను ప్రచారక సంఘమును నియమింప తీర్మానించిరి

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

కొకూరు

తెనాలి, నవంబరు 5 —

గుంటూరు తాలూకా కొకూరు గ్రామ పంచాయతీబోర్డు అధ్యక్షులుగా శ్రీ వాళిరెడ్డి వెంకయ్యగారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

మదనపల్లి

నవంబరు 6 — రాయలసీమ భారతీయ యువజనసంఘమును ఆర్ సు బ్రహ్మణ్యశాస్త్రిగారు నెలకొల్పిరి దానికి కళాశాల హాజీ ప్రిన్సిపాలు శ్రీ సి యస్ త్రిలోకి గారు ప్రారంభోత్సవము జరిపిరి అతిథులకు అల్పాహారవిందు దొసగబడెను.

వెనుకొండ

నవంబరు 5 — ఇచట డిస్ట్రిక్టు మునిసిఫ్‌గా యుండిన శ్రీ దర్శి రంగయ్యగారిని బెజవాడ మార్చినందున వారి స్థానమునకు నియమింపబడిన అమలాపురం డి॥ ము॥ జనాబ్ అబ్దుల్ రహిమాన్ ఖాన్ బహదూర్‌గారు నేటిదినం ఛార్జీ పుచ్చుకొనిరి

బెజవాడ

నవంబరు 6 — దివ్యజ్ఞాన సమాజమందు పుచ్చా వెంకట్రామయ్యగారి అధ్యక్షతను శ్రీ॥ శ్రీ॥ నోరి వెంకటేశ్వర్లుగారి స్మారకసభ జరిగెను రామమోహనలైబ్రరీ ఆవరణలో బాలశాఖ నొకదానిని వెంకటేశ్వర్లుగారి పేరుతో కట్టించి నిర్వహించుటకు చందాలు వసూలు చేయుటకు ఒక కమిటీని నియమించుచూ తీర్మానించిరి

గుంటూరు

నవంబరు 5 — నిన్న గుంటూరు టవుగోలు ఆవరణములో యల్ వి ఆర్ అండ్ సన్సు క్లబ్ నూతనభవనమునకు క్లబ్ అధ్యక్షులు డాక్టరు కోటిరామచంద్రరావు ఎం ఎ, బి యస్ గారు శంకుస్థాపనచేశారు శ్రీయుత జి వి పున్నయ్యశాస్త్రి కార్యదర్శి యాసమయమున క్లబ్ విషయమునుగూర్చి మాట్లాడారు (స్వ వి)

రాజమహేంద్రవరము

నవంబరు 6 — గోదావరి సెంట్రలు కో-ఆపరేటివు స్టోర్సువారు ఏర్పాటుచేసిన స్టోర్సు కోర్సు ముగింపు సందర్భమున బహుమతులు ఉత్సవము నిన్న సాయంకాలము రాజమండ్రి కో-ఆపరేటివు ట్రయినింగు ఇన్‌స్టిట్యూటులో తూర్పు గోదావరిజిల్లా కో-ఆపరేటివు డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ యస్ రామారావునాయుడుగారి అధ్యక్షతక్రింద జరగను అల్పాహారవిందుతో, ఛాయాపటముతో సభ ముగిసెను

రాజమహేంద్రవర కలపవర్తకులను, కంట్రాక్టరులనగు శ్రీ ఉండవిల్లి శంకరకోటిశ్వరరావుగారు తమపుత్రిక వివాహసందర్భమున ఆరువేలమంది హరిజనులకు, పేదలకు విందుచేసిరి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిమహాసభ

గుంటూరు, నవంబరు 6 —

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిమహాసభ 19-వ మహాసభ గుంటూరులో ఈ నెల 11, 12, 13-వ తేదీలలో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి అధ్యక్షతను జరుగనున్నయు, స్టూడెంటు పత్రికాసంపాదకులు శ్రీ అరుణబోస్‌గారు సభను ప్రారంభించెదరనియు, శ్రీ కాసిపట్ల నరసింహయ్య, అడివిబాపిరాజు, తాపీధర్మారావు ప్రభృతులు సభలో పాల్గొన ఆహ్వానింపబడినయు, వైజ్ఞానిక, వక్తృత్వ సంగీతపోటీలు జరుపబడుననియు ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ కె వి యస్ ప్రసాదుగారు ప్రకటించుచున్నారు

సినీమామా నేజరును కొట్టి నందుకుశిక్ష

తేపల్లె, నవంబరు 6 —

ఈ ఊరి శ్రీకృష్ణా సినీమా మేనేజరుగా నున్న శ్రీ నల్లపాటి శ్రీనివాసరావుగారిని కొట్టినందుకు మేజిస్ట్రేటుగారు శ్రీ సిద్ధాబత్తి దుర్గాచలంగారికి 6 నెలలు శిక్షయున్నూ 50 జరిమానాయున్ను విధించినారు

లోగడ డి వి సుబ్బరావుగారి 'వింధ్యారాణి' నాటకసందర్భములో హాలులో అల్లరిచేసినారని పోలీసువారికి తెలియపరచినారను విరోధముచేత శ్రీ దుర్గాచలంగారు రెండవరోజున హాలులో ప్రవేశించి, మేనేజరగు శ్రీ శ్రీనివాసరావుగారిని కొట్టెనని పోలీసువారికి రిపోర్టుచేయగా యిన్సిపెక్టరగారు దుర్గాచలంను అరెస్టుచేసి కేసుపెట్టినారు ఈరోజు కేసు విచారించి మేజిస్ట్రేటుగారు పైశిక్షను విధించినారు

బరంపురంలో మలేరియా

బరంపురం, నవంబరు 6 —

23-10-43 తో అంతమగు వారమునకు 31 మంది మలేరియావల్ల చనిపోయిరనియు, 8 వ వార్డులగాయతు 19 వ వార్డువరకు 23 పంటర్లుగా విభజించి క్వైనైన్ యింటింటా సప్లయి చేయబడుచున్నదనియు, గార్కారములో 3666 మరు పెద్దవారికి, 1526 మరు పిల్లలకు క్వైనైన్ నీళ్లు పోయబడెనని యు, మ్యునిసిపల్ డిస్పెన్సరీలో 1504పాతికేసులు, 1585 కొత్తకేసులు రిపోర్టుచేయబడినట్లుగా హెల్త్ఆఫీసరు రిపోర్టువల్ల తెలియుచున్నది

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, నవంబరు 8 —

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

గ్రౌత్తరకం పెషిక్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	75-12-0 76-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాకులేదు
ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax) Rs.	160-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	17-6-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరథర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం	205-0-0

పంచదార

కాన్పూరు	43-15-3 46-5-4

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 8 —	1-0 గం.
పవరను 1-కి (టోకు ధర)	54-2-0
పవరను 1-కి (చిల్లర ధర)	54-4-0
పిట్లా బంగారు (తులం)	79-8-0
గోల్డు మొహరు 1-కి	78-8-0
వీరు వెండి తులము 100-కి (రేటు)	128-0 0
వెండి తులం 1-కి	1 4-0

స్వదేశీ మిల్లు నూలు

మదరాసు, నవంబరు 8 —

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్టు) రు అ పై	
14/2 నిప్పాన్ చలవరకం	35-8-
మధురమిల్లు నూలు 20" నెం (10 పౌనులకట్టు) బూడిదరంగు	15-12-0
40 నెం (5పౌ॥కట్టు) బూడిదరంగు	10-11-0
50 నెం (5పౌనులు) బూడిదరంగు	19-14-0
60 నెం (5 పౌనులు)	28-4-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

40 కొచ్చిన్ (10 పౌ॥ కట్టు)	15-5-0
40½ కంబోడియా (10 పౌ॥ కట్టు)	15-6-0
40 నెం కామాక్షి (10 పౌ)	20-5-0
0 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
0 నెం పయనీరు (5 పౌ)	20-18-0
60 నెం యస్ కొతారి (1 వ రకం)	20-4-0
60 నెం. పయనీరు (5 పౌనులు)	29-12-0
0 నెం	28-4-0
100 నెం పయనీరు	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పౌ)	17-12-0
30 నెం ,,	18-2-0
32 నెం ,,	19-6-0

అఖిలభారత వాతావరణం

పూనా, నవంబరు 8 —

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు నవంబరు 4 వ తేదీ ఉదయం 8 గం॥ వరకు లెక్కలు దినవ ప్రకటింపబడియున్నవి

	(1)	(2)	(3)
అలహాబాదు	90	64	0
బొంబాయి	92	75	0
కలకత్తా	92	71	0
కాన్పూరు	90	60	0
పటకం	91	71	0
డార్జిలింగ్	67	50	0
ఢిల్లీ	95	57	0
జీరా డిప్	83	58	0
హైదరాబాద్	90	67	0
రాంచి	102	69	0
నాగపూరు	98	62	0
లక్నో	90	60	0
మదరాసు	87	75	0
నాగపూరు	91	68	0
పాట్నా	80	67	0
పెషావరు	83	56	0
షిలాంగ్	72	51	0
పూనా	64	51	0

గనులలో స్త్రీ కార్మికులు

బళ్లారిస్త్రీల ఆక్షేపణ

బళ్లారి, నవంబరు 7 —

నిన్న స్థానిక వాల్టా హాలులో జరిగిన స్త్రీల సమావేశములో, మధ్య పరగణాలలో, స్త్రీ కార్మికుల నుపయోగించునెడ వచ్చునని ప్రభుత్వమువారు కావించిన ప్రతిపాదనను ఉత్తరువును గర్హించుచూ, అది అమలుజరుపక నిలిపియుంచవలె ననియు, గనుల కార్మికుల ఇక్కట్లను దర్యాప్తు చేయుటకై, అఖిలభారత మహిళామండలి తరఫున ప్రాతినిధ్యము కలిగిన ఒక అనధికార సంఘమును గవర్నమెంటువారు వేయనే నియమించవలె ననియూ, 8 నెలలలోగా సదరు సంఘ నివేదిక ప్రకటిత మవలెననియు, అ భా మ సంఘమువారు దేశమంతటా ఆందోళన చేయుటకై ఒక ప్రచారణ సంఘమును నియమించవలెననియు, డాక్టరు శ్రీమతి కమలా మోనాగారు రూపొందించినతీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

సమావేశమునకు బెంగుళూరునుండి వచ్చిన శ్రీమతి డా॥ రత్నమ్మ ఇనాక్‌గారధ్యక్షత వహించిరి

ఓంపోనా

టానిక్

స్టాకిస్టులు దాదా అండ్ కో, మద్రాసు

డిస్ట్రిబ్యూటరు

యి సి ఎం, పో బా 250, మద్రాసు

అందరు కెమిస్టులు, డ్రగ్గిస్టులవద్ద దొరకును

తల్లి ఆనందము!



నా చిడ్డయొక్క లివర్ వ్యాధి, నివారణ అగుట దుస్సాధ్యమని, ఆశతా అనుకున్నాను కాని, జమ్ముగారి "లివర్ క్యూర్" వల్ల నాబిడ్డకాపాడబడినందులకు వారికి నా కృతజ్ఞతా వందనములు

జమ్ముగారి లివర్ క్యూరును ఇప్పుడే

జమిత వెంకటరమణయ్య & సన్స్,

మైలాపూరు, మద్రాసు

సబ్ ఆఫీసు కుంభకోణం

బ్రాంచీలు - కలకత్తా బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి లక్నో, విజయనగరం

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ఆండ్ సన్సు, రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి అందుచే మేముకూడ కొన్నిమందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసివచ్చినది మరియు జనరలుగ యిచ్చుచున్న రెండు అణాలు కమీషనునుకూడ త్గించవడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది ఇట్లు,

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

కావలెను

ఇండియన్ ఆర్మీ మెడికల్ కోర్

ప్యాకర్ల (ట్రెయినింగు పొందునట్లకు 17½ నుంచి 41 సంవత్సరముల లోపు వయస్సుగల పురుషులు కావలెను.

దరఖాస్తుదారులు దేహదారుఢ్యము కలిగియుండి, బాగుగ వ్రాయను, చదువను నేర్చియుండవలెను

ప్రారంభమున జీతము (ట్రెయినింగు పొందునప్పుడు) నెలకు రూ 29-4-0 భోజనము, దుస్తులు, ఉనికి ఉచితము. ట్రెయినింగు అయిన అనంతరము, నెలకు దాదాపు రూ 48/-లు నుండి రూ 76/-ల వరకు యివ్వబడును భోజనము, దుస్తులు, ఉనికికూడ ఉచితంగా యివ్వబడును

మీ దాపునున్న దినుప టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసులకు వ్రాసికొనుడు

బెంగుళూరు, మద్రాసు, బెజవాడ

ఆంధ్రమహాసభ చిత్రాలు

బళ్లారి ఆంధ్రమహాసభ సందర్భంలో మా ప్రతినిధి తీసిన ఛాయాచిత్రాల (అక్టోబరు 23, 24, 25, 26, 31 తేదీల పత్రికలలో ప్రకటితమైనవి) కాపీలు ఈదినుప సైజులలో వెలకు లభించును కావలసినవారు ఏ చిత్రాలు ఏ సైజులో కావలసినది తెల్పుచు ఖరీదు వెంటనే పంపగోరెదము

వెలలు

¼ ప్లేటు	కాపీ	1-కి	రు. 2/-
కాబినెట్	,,	,,	రు. 4/-
ఫుల్‌ప్లేట్	,,	,,	రు 6/-

పోస్టు ఖర్చులు అ 10/- లు ప్రత్యేకము

మేనేజరు, ఆంధ్రపత్రిక,

రాయల్ ఇండియన్ నేవీ

ఈ సర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగా నున్నవి

	ప్రారంభవేతనం	విద్యార్హతి	వయస్సు
కమ్యూనికేషన్ బ్రాంచి (సిగ్నల్సు)	రు 60	6-వ ఫారం	17½ నుంచి 24 సం॥
రైటరు	రు 60	,,	17½ నుంచి 26 సం॥
సీమెన్	రు 40	4-వ ఫారం	17½ నుంచి 24 సం॥
స్టోకర్లు	రు 40	,,	,,

అలవెన్సులు — భోజనము, దుస్తులు, ఉనికి వగైరాలు ఉచితము.

పూర్వానుభవం అక్కర లేదు

యితర వివరాలకు వ్రాసుకొనుడు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

బెంగుళూరు,	తిన్నవల్లి,
బళ్లారి,	తిరుచినాపలి,
బెజవాడ,	మదురై,
కన్నూరు,	వెల్లూరు,
కోయంబత్తూరు,	విశాఖపట్టణం
కడప,	



మీ పరిశ్రమలకు అవసరమైన మూలరసాయనికములు ఇప్పుడు టాటాకెమికల్సు వారిచేత చేయబడుచున్నవి.

విస్తీర్ణమైనవారి నూతన రసాయనిక కర్మాగారమందు టాటావారు భారతీయ పరిశ్రమాభివృద్ధికి అత్యవసరమైన మూలరసాయనికములను తయారుచేయుట ప్రారంభించినారు

మెగ్నీషియమ్ క్లోరైడ్, ఎప్సమ్‌సాల్ట్, కైజరైట్, కార్నలైట్, కైనైట్ యే కాక సోడా యాష్, కాస్టిక్‌సోడా, బైకార్బొనేట్ సోడా, లిక్విడ్ క్లోరైన్, జింక్ క్లోరైడ్, బ్లీచింగ్ పౌడరు కూడా ప్రశస్తమైన నవీన పద్ధతులలో టాటావారిచే తయారుచేయబడుచున్నవి శ్రేష్టతలోను, వెలలోను దిగుమతియగు వుత్తమ రసాయనికములతో టాటావారి రసాయనికములు సరిపోలగలవు.

బట్టలు, సబ్బు, కాగితము, తోళ్లను పదను చేయుట, తోళ్లు, గ్లాసు, రసాయనికములు, మందులు, వ్యవసాయము, పింగాణీ, అగ్నిరక్షణ, బాటరీలుచేయుట మొదలగు చెప్పుటకు వీలులేనన్ని పరిశ్రమలకూ, వ్యాపారములకూ ఈ మూల రసాయనికములు ముఖ్యావసరం పరిశ్రమకు ఈ రసాయనికముల ప్రయోజనాలను అభ్యసించుటకు బాగా తర్ఫీదుపొందిన, నిపుణుల సలహాసంఘము నిర్వహించబడు చున్నది

టాటా కెమికల్స్

దేశీయ పరిశ్రమలకు తోడ్పడుచున్నవి.

సెల్లింగు యేజంట్లు — సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడా బైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, జింక్ క్లోరైడ్, బ్లీచింగు పౌడరుకు టాటా ఆయిలు మిల్సు కంపెనీ, లిమిటెడ్, (సేల్సు డిపార్టుమెంటు) బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి

సెల్లింగు యేజంట్లు — మెగ్నీషియం క్లోరైడ్, ఎప్సం సాల్టుకు వయసీల్ మెగ్నీషియా వర్క్సు లిమిటెడ్, చార్టర్డు బ్యాంకు బిల్డింగు, ఎస్ప్లనేడ్ రోడ్డు, ఫోర్టు, బొంబాయి

టాటా కెమికల్స్ లిమిటెడ్‌వారి ప్రకటన

TC 7

విశాఖపట్నమునకు న్యూస్ వెండరు కావాలి

విశాఖపట్నము నగరములో మా పత్రికలను వారిస్వంతబాధ్యతపై అమ్ముటకు న్యూస్ వెండరు కావాలి స్థానికముగా మంచి పలుకుబడి, పత్రికా వ్యాపారములో అనుభవము కల్గి రూ 500/- లు ధరావతు చెల్లించగలవారు దరఖాస్తులు పంపగోరెదము

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ లీచిరోడు-మద్రాసు

బ్రాంచీలు ఆఫీసులు ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాక్కం

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు

అనుమతిపొందిన మూలధనము రు ఒకకోటి

ముక్యూచేయబడి చందా చేయబడిన మూలధనము రు. 60,00,000

చెల్లించిన మూలధనము (1-11-48) రు 28,80,000

రిజర్వు ఫండు రు 29,00,000

మొత్తం రాబడులు రు 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/-లనుండి పైగా తీసికొనబడును దినవారి నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును

ఎస్. గోపాలఅయ్యర్, కార్యదర్శి

నియో-పరోల్

శరీరాన్ని నరాలను బలపరచును ఆకలి పెంచుటకు మూడు వృద్ధిపరచును శరీరంలో విటమిన్లు, ఖనిజాలలోటును పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి రోగిని మునపటి రంగు, సెంటనీ, మార్పును కలుగజేసి ధైర్యాన్ని చేకూర్చును (1)

RAYMANN LABORATORIES
Post Box No 12210
Calcutta

హోల్‌డిస్ట్రిబ్యూటర్లు లివరైట్సు కంపెనీ తణుకు, పశ్చిమగోదావరి జిల్లా





కడపలో మద్రాసు గవర్నరు

జిల్లాబోర్డువారి కోరికలు

కడప, నవంబరు 7:—

చెన్నరాష్ట్ర గవర్నరుగారైన సర్ ఆర్థర్ హోప్‌గారు, వారిసిబ్బందితో నిన్న రాత్రి బొంబాయి మెయిలులో కడపకు వచ్చిరి కడపజిల్లా కలెక్టరుగారైన డబ్ల్యు. హెచ్ మిచ్చెల్‌గారును, జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారయిన అబ్దుల్‌రహిమాన్‌గారును వారిని కలుసుకొనిరి. ఈ సందర్భము వారు టెక్నిషియనుల ట్రెయినింగు కేంద్రము, టఫన్ గారికర్మాగారము చూచిన తర్వాత, స్థానిక రిక్రూటింగు ఆఫీసు కరచ్చిరి అచ్చట క్యాప్టెన్ జె. జాన్‌సన్ గారు ఎక్స్ట్రా అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసర్లను శ్రీ గవర్నరుగారికి పరిచయముచేసిరి.

జిల్లాబోర్డు స్వాగతము

తర్వాత జిల్లాకలెక్టరుగారు జిల్లాపోలీసు సూపర్ ఇండెంటుగారు వెంటరాగా కడపజిల్లాబోర్డు భవనమునకు శ్రీ గవర్నరుగారు వచ్చిరి జిల్లాబోర్డు భవనమంతయు ఎక్కువ వైభవముతో అలంకరింపబడి యుండెను. అధ్యక్షులైన రావుసాహెబ్ పి. రాఘవరెడ్డిగారు శ్రీ గవర్నరుగారికి స్వాగతమొసగి జిల్లాబోర్డుమీటింగు హాలునకు పిలుచుకొనిపోయిరి జిల్లాబోర్డుమీటింగుహాలులో జిల్లాబోర్డుసభ్యులు ప్రేక్షకులును నిండియుండిరి.

బోర్డు అధ్యక్షులైన రావుసాహెబ్ పి రాఘవరెడ్డిగారు కడపజిల్లాబోర్డుపక్షమున శ్రీ గవర్నరుగారికి స్వాగతపత్రము సమర్పించుచూ కడపజిల్లాబోర్డు ఆర్థికపరిస్థితులు చాలక్లిష్టముగా యున్నందున ఈ జిల్లాలో అత్యవసరముగా కావలసిన విద్య, రాకపోకల సౌకర్యము, ప్రజారోగ్యము చాల చెనుకబడి యున్నదనియు, రాయచోటి ఉన్నతపాఠశాలకు, కందలూరు మధ్యమ పాఠశాలకు గ్రాంటు నివ్వవలెననియు చెన్నూరుదగ్గర పెన్నానదికి ఎలెన కట్టుటకు ఉత్తరువులు చేయవలెనని కోరుచూ జిల్లాబోర్డు పక్షమున సైనికుల పాఠ్యార్థము రు 2000/- విరాళమును అంగీకరింప గవర్నరుగారిని ప్రార్థించిరి. గవర్నరుగారు ప్రత్యుత్తరమిచ్చుచు విరాళమునకు కృతజ్ఞత తెలిపి జిల్లాబోర్డువారి కోరికలను ప్రభుత్వంవారు శ్రద్ధతో పరిశీలించెదరని చెప్పిరి.

అటుతర్వాత శ్రీ గవర్నరుగారు జిల్లాకలెక్టరు బంగళాకు వెళ్లిరి. అచ్చట 18 మంది ముఖ్యమయిన ప్రభుత్వోద్యోగులను జిల్లాకలెక్టరుగారు శ్రీ గవర్నరుగారికి పరిచయము చేసినతర్వాత ఈక్రింది పెద్దలతో మాటలాడిరి —

(1) రావుసాహెబ్ కె వెంకటేశంశ్రేష్ఠి
(2) రావుసాహెబ్ పి. రాఘవరెడ్డి
(3) సైదావామిడ్ సాహెబ్.
(4) సి ఎల్ పా.
(5) ఖాన్ సాహెబ్ హబిబుల్లాసాహెబ్

ఆంధ్రగ్రంథముల జాబితా

పెదపాలెం, నవంబరు 6 —

ఆంధ్రదేశగ్రంథాలయ సంఘకార్యదర్శి పాతూరి నాగభూషణంగారి రిట్లు వ్రాయుచున్నారు —

గ్రంథాలయముల కనుకూలించు గ్రంథముల పట్టికను తయారుచేయు నిమిత్తము ప్రయత్నములు జరుగుచున్నవి. 1944 వ సం॥ జనవరినాటి కిది వెలువడగలదు అప్పటికి గ్రంథాలయములకు సంవత్సరము ప్రభుత్వమువారిచ్చు విరాళములపట్టికయు వెలువడగలదు. శ్రీ నాగిశెట్టి వెంకయ్యగారు దీనిప్రచురణఖర్చుల భరించుటకు వాగ్దానముచేసిరి

గ్రంథాలయ రిజిస్టర్ల విషయమున కొగిరము కరవుమూలమున ప్రకటనవిషయమై చాల ఆలస్యము జరిగినది ఇటీవలనే కొన్ని రిజిస్టర్లను తయారు చేసి తెనాలిలోని శ్రీ వేణుగోపాల జనరల్ స్టోర్సు వారిద్వారా యిచ్చియున్నాను కావలసినవారికి నేను గాని, వారు గాని వాటి నందజేయగలము.

ఆంధ్రసంఘముయొక్క రిజిస్టర్డు ఆఫీసు పటమటలంకలో నున్నది. కాని కార్యాలయపుపనిని చూచుటకు యింతవర కెవ్వరను నియమింపబడలేదు. కాన కార్యదర్శి స్వగ్రామమునకు పెదపాలెపు (వయా) గుర్గిరాల చిరునామాకు జాబులు వ్రాసిన త్వరలో సమాధానముల బడియుటకు వీలుగనుండును కాన గమనింప ప్రార్థన.

మోడీ, సర్కారుల ప్రకటన

(1 వ పేజి తరువాయి)

మేర్పరుచు సంకల్పమును రాజప్రతినిధి బహిరంగముగ ప్రకటింపవలెను. ఇట్టి ప్రభుత్వ మేర్పడుచో దేశపరిపాలనము వారి చేతులలో నుండునని అనుభవపూర్వకముగా మేము చెప్పగలము. ఇట్టి జాతీయ ప్రభుత్వ స్థాపనమునకు మేము చాలా ప్రాముఖ్యమొసగుచున్నాము. ఇట్టి జాతీయ ప్రభుత్వ మేర్పరిచినప్పుడే ప్రస్తుతమయమున మన రాజకీయ జీవితమును కలచివేయుచున్న అనుమానములు, విద్వేషములు పూర్తిగా తొలగు నవకాశము కలుగును.

విభేదములకు ప్రాముఖ్యమొసంగరాదు

ఏమియు చేయకుండు విధానమునకు కారణము భారతప్రజలలో కల తీవ్రవిభేదములేనని ఉప్పు వాయించుచుండుటవల్ల బ్రిటిషు ప్రభుత్వమువారికి కలుగగల ప్రయోజనమేమియు లేదని ఇందుమూలకముగా స్పష్టము చేయగోరుచున్నాము. భారతదేశ భవిష్యత్తుకు రూపొందింపవలసినవారు భారతీయులే యని వాదించుటయిదివరలో సహేతుకమైయుండవచ్చును. కాని యిప్పుడు ఆస్థితి గడిచినది. ప్రజల దృక్పథములో నేర్పడిన తీవ్రవిభేదములవల్ల సమస్య అసలుపరిష్కారము కాదేమో యను భయము మిప్పుడు కలుగుచున్నది. దేశక్షేమమునకు బాధ్యులగువారు ఏమియు చేయకుండుపద్ధతిని విసర్జించి, సమస్యా పరిష్కారమునకు నర్హులైకొనవలసిన సమయము వచ్చినది. భాగ్యత తమది యని చెప్పుచు, ప్రభుత్వమువారిదివరలో నెన్నిసార్లు అన్ని రాజకీయ పక్షములవారి యొక్కయు, అన్ని మతములవారి యొక్కయు అభిప్రాయములను ఉపేక్షించి యుండలేదు? కావున తాత్కాలిక రాజకీయ విభేదములవిషయమై ప్రభుత్వమువారు తమ భావములను విసర్జించి, తాము బహిరంగముగా ప్రకటించియుండిన లక్ష్యమును చేరుటకు గట్టి చర్యలు గైకొనవలసియున్నది.

నాయకులకు బహిరంగముగ ఆహ్వానము

వ్యక్తులతో రాయబారములు జరుపుపద్ధతివల్ల యిదివరలో నెట్టి ప్రయోజనమును కలిగియుండక పోవుటచే తాత్కాలిక ప్రభుత్వ మేర్పరుచుటకు సూచనలు గావింపవలెనని భారతనాయకులందరికిని బహిరంగముగా ఆహ్వానము గావించుపద్ధతిని మేము సూచించుచున్నాము. ఇట్టి ఆహ్వానమువల్ల చాలా ప్రయోజనములు కలుగును. ఇట్టి ఆహ్వానము సూచుచో చరిత్రలో నత్యంత విషమఘట్టమున పరిపాలనాధికారమును నిర్వహింపవలసినదని భారతీయులందరిని కోరినట్లగును. ఇతియగాదు, భారతీయులకు సవాలుగా కూడ నుండును. భారతదేశముయొక్క నిర్ణయమేమో తెలిసికొను అవకాశముగూడ యిందువల్ల కలుగవచ్చును.

నూతన వ్యవస్థ - భారతదేశము

అలస్యం పనికిరాదు. నూతన వ్యవస్థ నిర్మించుటకు ప్రపంచరాజకీయవేత్తలందరు పోటీ చేరియున్న సమయమున భారతదేశములో విభేదములు ప్రబలి భారతీయులు పరిధిలో మాట్లాడ వీలులేకపోవుట మహార్థములకు మూలము. స్వాతంత్ర్య పోరాటమునకు భారతదేశము విశేషముగా తోడ్పడుచున్నది. ఈ విషయమును వారెలుప్రభువు స్వయముగా నంగీకరించియే యుండెను. ఏ కారణముచేతనైనను నూతన వ్యవస్థ నిర్మాణమునకు భారతదేశము తోడ్పడజాలదనిచో గొప్పవిపత్తు సంభవించును. యుద్ధముయొక్క పర్యవసానము విషయమై యిప్పుడెట్టి సంశయములును లేవు. కనుక భారతసమస్యను శుద్ధము పూర్తియైన తరువాత ఆలోచింపవచ్చునని తలచుట తుమార్తము కాని ఆత్మసంతృప్తియగును. ప్రపంచ ప్రజలందరును, న్నిదేశముల ప్రభుత్వములును యుద్ధానంతరమేర్పడగల గొప్పసమస్యల విషయమై సముదృష్టి కేంద్రీకరించుచున్నారు. ఈ స్థితిలోనే యుండుచో భారతదేశము వెనుకబడిపోవును. మేము సూచించినట్లు ప్రభుత్వమువారు ఆహ్వానము గావించుచో భారతనాయకులు దానిని నిర్లక్ష్యభావముతో కూడజాలరు. అథవా నిర్లక్ష్యము చేయుచో భారతదేశక్షేమమునకు తీరని అపకారము గావించినవారగుదురు.

రాష్ట్రైతుసంఘంవారి రాయలసీమ ప్రతినిధి

బెజవాడ, నవంబరు 5:—

రాయలసీమ క్షామనివారణకై రాష్ట్రైతుసంఘంవారు స్థాపించిన నిధికి కడచిన మాసాంతమునకు రూ 9410-14-4 వసూలు చేయబడెను. ఇందులో క్షామనివారణ కార్యములకు రూ 7762-1-6 ఇంతవరకు వ్యయమైనదనియు, ఇంకా రూ 1648-12-10 తమవద్ద నిలవ యున్నదనియు కార్యదర్శి తెలుపుచున్నారు. రొక్కం వసూళ్లు కాకకొంత ధాన్యము బట్టలు కూడ వసూలుచేసి పంపబడెననియు ఆనిధి నవంబరు 10 వ తేది మూసివేయబడుననియు కార్యదర్శి తెలుపుచున్నారు.

శనగలక్కరలేదు

మదరాసుప్రభుత్వం నిరాకరించుట

మదరాసు, నవంబరు 8.—

మదరాసుప్రభుత్వంవారికి ఇండియాప్రభుత్వంవారు 60,000 టన్నుల శనగలను బేసిక్సుప్లానుప్రకారం యితరరాష్ట్రములనుండి పంపదలచిరి. ఇదివరకు 40000 టన్నులు వచ్చినవి. వెంటనే రానున్న 15000 టన్నులను పంప నవసరంలేదు, యితరరాష్ట్రాలకు పంపవచ్చునని మదరాసుప్రభుత్వంవారు తెలియజేసిరి. అదికూడ గైకొన్నచో ఉన్నపరకు చెడిపోవునని యిట్లుచేసిరి. మనుషులు పెసలు కందులు యితరరాష్ట్రములనుండి తమ స్వంతకొనుగోలు ఉద్యోగులద్వారా తెప్పించుటకు యేర్పాటులు చేయుచున్నారు. అవి బేసిక్సుప్లానులో చేరినవి కావు. ముఖ్యంగా హైదరాబాదునుండి మధ్యరాష్ట్రములనుండి వస్తున్నవి.

కర్టెల సప్లయి యేర్పాటులు

మదరాసునగరానికి కర్టెల రేమనింగు స్కీము ప్రభుత్వంవారి ఆలోచనయందున్నది. ప్రస్తుతం వస్తున్న సప్లయికాక, వేరుగా 6000 టన్నులు రిజర్వులో నుంచుటకు యెక్కువ తెప్పించుటకు యేర్పాటులు చేయుచున్నారు. ప్రస్తుతం 1000 టన్నులు మాత్రం రిజర్వుగలదు. ఈ సప్లయిలు సరిగా జరుగునట్లు చూచుటకును మదరాసు కలక్టరు, సప్లయి ప్రాంతాలకు ముఖ్యలెయిసాను ఆఫీసరుగా నుండుటకు ఒక జిల్లా ఫారస్టు ఆఫీసరును నియమించిరి

బియ్యం రేమనింగు కార్డులు గలవారందరికి కర్రలు సుమారు 800 రుకౌణములద్వారా నిర్ణీతశాలత అందునట్లు తగు యేర్పాటులు చేయబడును.

ఆంధ్రవిజ్ఞానసమితి

శ్రీ పిఠాపురం మహారాజావారు విజ్ఞానసమితికి రు. 775 భూరివిరాళమునొసంగి సమితి "పోషకులు" గా నుండుటకు అంగీకరించిరి. నిన్నను అనగా 7-11-48 తేదీ ఆదివారం జరిగిన సమితియావత్ సభ్యసమావేశమున జరిగిన ఎన్నికలలో యీక్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు: శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు.

ఉపాధ్యక్షులు: శ్రీ రావుసాహెబు శ్రీ బి. వి. నారాయణస్వామిగారు, శ్రీ రాజారావు మురళీకృష్ణరావుగారు, శ్రీ పి. వి. రాజమన్నారుగారు, శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు, శ్రీ రాజా చెలికాని జగన్నాథరావుగారు, శ్రీ సత్రసాల వెంకట్రామ్‌గారు, శ్రీమతి చోడగం అమ్మన్నరాజాగారు.

గౌ॥ కార్యదర్శులు: శ్రీ పి. నరసింహులుగారు, శ్రీ కొత్తపల్లి శ్రీ రామమూర్తిగారు. కోశాధికారి: శ్రీ యస్. హీరాసింగుగారు.

వివిధశాఖలకు అధికారులు ఎన్నుకోబడిరి.

బియ్యం కొనుగోలువైనర్చార్జి

గత మే మాసంనుండి ప్రభుత్వంవారి గ్రెయిను పర్చేజింగు ఆఫీసరులు కొన్న ధాన్యంపైని మణుగునకు 4 అణాలు, బియ్యం మణుగునకు 0-2-8 లున్ను సర్‌ఛార్జి వసూలు చేయుచుండిరి. పై రాష్ట్రాలనుండి ఎక్కువ ధరకు జొన్నలు కొని తక్కువ ధరకు ముఖ్యంగా దత్తమండలములలో అమ్ముచున్నపుడు వచ్చే నష్టం పూడ్చుటకై యిది విధించబడెను. ఇటీవల దత్తమండలాలలో పంటలు బాగుండినందున యికముందు యీ సర్‌ఛార్జి వసూలుచేయ నవసరం లేదని ప్రభుత్వంవారు యిప్పుడు నిశ్చయించిరి.

మదరాసు రేడియో

(9-11-1943 మంగళవారం)

(వి. యు. యం, 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 సి. నరసింహులు.

మ. 1-0 స్త్రీలకై తమిళమున ప్రసారం 1-40 రికార్డులు. 2-10 యస్. సుబ్బయ్యపిళ్ల (మురళి) 2-30 హైస్కూళ్లకై తమిళమున ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 పి. వి. సంపూర్ణం 6-15 రికార్డులు. 6-45 జంత్ర సమ్మేళనం 7-0 సి. వి. సంపూర్ణం 7-45 శ్రీ పి. సాంబమూర్తిగారిచే తమిళములో సంగీతంగూర్చి ప్రసంగం. 8-0 పి. యస్. వేదాచలం 9-45 పిల్లల తర్ఫీదుగూర్చి ఆంగ్లములో ప్రసంగం. 10-0 నుండి 10-30 యస్. సుబ్బయ్యపిళ్ల (మురళి.)

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో పలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో పలె. 2-5 తెలుగులో వార్తలు.

(48 73 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో పలె. 7-0 సర్వతోముఖయత్నం గూర్చి తెలుగులో శ్రీ కే. వి. సుబ్బరావు ప్రసంగం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసంగం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో పలె. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో పలె.

స్థానిక వార్తలు

మదరాసు గవర్నరు

మదరాసు, నవంబరు 8:—

మదరాసు గవర్నరుగారు సపరివారముగా నిన్న సాయంత్రం బొంబాయి మెయిలులో ఒక ప్రత్యేక సెలూనునందు కడపకు వెళ్లిరి.

పరిసరములందు బియ్యం రేమనింగు

మదరాసు పరిసరగ్రామాలందు బియ్యం రేమనింగు 7 వ తేదీనుండి ప్రారంభమయింది. ఆనాడు ఎస్. జి. గ్రబుగారు రాష్ట్రీయ రేమనింగు ఆఫీసరు, ఎస్. డి. శెల్వరాయగంగార్లు పోయి అన్ని దుకాణములలో అమ్మకం పరిశీలించిరి. మొత్తం సుమారు 8000 కుటుంబాలకు కార్డులు ఒసంగబడెను. 60 రుకౌణాలు గలవు.

రేమనింగు నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించిన 1500 కేసులలో 44 మాత్రమే ధావా చేయదగ్గంత పెద్దనేరాలుగ అనుపడినవని రేమనింగు ఆఫీసరు తెలిపెను.

కూవము నీరు

మదరాసులో కూవమునదిలోని వరదనీరు నిలిచిపోకుండా సముద్రములోనికి పోవునట్లు చేయుటకు ఇసుకదిబ్బలను త్రవ్వింపపెక్కుమంది కూలివారు నియమింపబడిరి.

ఉర్లగడ్డపంటకు ఎరువుకుగాను రూ 26 లక్షల గ్రాంటు

నీలగిరిజిల్లాలో 1943-44 సం॥ ఉర్లగడ్డపంటకు ఎరువులు తయారుచేయుటకై రు 26,02,300 పెట్టుబడిఖర్చు, రు 1,28,900 పాలీనా ఖర్చును ప్రభుత్వంవారు మంజూరు చేసిరి. ఎరువు రు 112 పౌనులు రు 25 చొ॥న విక్రయించాలని నిర్ణయించిరి.

రాకపోకలు

రివిన్యూ బోర్డు సభ్యుడు జే. బ్రౌను ఐ. సి. యస్, సర్ ఆర్. కే. షణ్ముగంచెట్టి, డా॥ సుందరరామరెడ్డిగార్లు నిన్న రాత్రి కొయంబత్తూరుకు, సర్. పి. టి. రాజన్‌గారు మధురకు వెళ్లిరి.

చెన్నపురి ఆంధ్రమహాసభ

చెన్నపురి ఆంధ్రమహాసభ యావత్సభ్యుల సమావేశం 81వ తేదీనజరిగినపుడు అధ్యక్షులుగ శ్రీ బులుసు సాంబమూర్తిగారు, ఉపాధ్యక్షులుగ ఆర్. మదనగోపాలనాయుడు, రా॥ బి॥ ఎం. నరసింహం పంతులుగార్లు కార్యదర్శులుగ ఎం. రామానుజరావు ఎం. ఏ, జె. పి, డి. పాండురంగరెడ్డి, కోశాధికారి వి. వెంకటశేషయ్యగారు, శాఖాధికారులుగ ఎ. చంద్రబాబు. వీరాస్వామిశెట్టి పి. జె. పార్థసారథినాయుడు, ఇ. దామోదరంనాయుడుగార్లు ఎన్నుకోబడిరి.

మదరాసు, నవంబరు 7:—

ఎం. పి. శివజ్ఞానగ్రామణిగారు, మదరాసు జిల్లాకాంగ్రెసు సంఘ కార్యదర్శి తంజావూరు జెయిలునుండి విడుదల చేయబడిరి.

మదరాసునగరం రేమనింగు సలహాసంఘ సభ శనివారం కలక్టరుగారి అధ్యక్షతను జరిగినపుడు మదరాసులో బియ్యం విక్రయం యేర్పాటులనుగూర్చి చర్చించబడెను. దినదినం కొనుక్కోవలసినవారు ఒకనాడు కొనకపోతే, ఆరోజు బియ్యం మరునాడు యివ్వరాదనియే నిశ్చయింపబడెను.

విడుదల

బళ్లారి, నవంబరు 6:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యులగు కొట్టను భూపతి కృష్ణమూర్తిగారు నేడు అల్లిపురం జెయిలునుండి విడుదల చేయబడిరి.

ఇంగ్లండుపై విమానదాడి

అయిదుగురి మరణం

లండన్, నవంబరు 7:—

రాత్రి బ్రిటనుమీదికి కొన్ని జర్మను విమానాలు దాడికై వచ్చినవి. లండన్‌నుండి లండంలో ఒకతావున ఒకశత్రువిమానం చాలా క్రిందకు వచ్చి రెండుబాంబులు విసిరివెళ్లింది, అయిదుగురు మరణించారు. ఆగ్నేయ ఇంగ్లండు కోస్తాలో ఒకభాగంపై రెండు పర్యాయములు శత్రువిమానాలుకనిపించినవి. మూడు జర్మన్ విమానాలు నాశనం చేయబడినవి.

గుజరాత్ ప్రాంతంలో రేషనింగ్ అవసరం

ఒక కమ్యునిస్టు పార్టీ నాయకుని ప్రకటన

అహ్మదాబాద్, నవంబరు 6:—

దేశంలోని అన్నిపార్టీలు కలిసి ఆహార సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయవలెననీ, బెంగాల్ గుణపాఠంనేర్చి గుజరాత్ రేమనింగ్ ప్రవేశపెట్టి ముందు జాగ్రత్తపడవలసిందనీ, లేకుంటే గుజరాత్ క్షామపీడితం కాగలదనీ బొంబాయి కమ్యునిస్టుపార్టీ నాయకుడు శ్రీ యస్. యస్. బాట్లివాలా నేటి సాయంత్రంలో ఒక పౌరసభలో ఉపన్యసించాడు.

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణించబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుకొనెడల బార్జీలు కేవలమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు

ఎంపైర్ ఆఫ్ యిండియా

లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము: 1897. — హెడ్డాఫీసు: బొంబాయి.

నలభై ఆరవ వార్షిక నివేదికలోని కొన్ని ముఖ్యాంశములు:	మొత్తం ఆదాయం	రు. 87,97,000పైగా
	అమలులోనున్నభీమాలు	రు.15,06,89,000 ,,
	ఆస్తులు	రు. 5,98,84,000 ,,
కంపెనీ స్థాపించినది లగాయతు చెల్లించబడిన క్లెయిములు		రు. 7,92,00,000 ,,

ఇండియాలో, నివశించు సివిలియనులకు శత్రు చర్యలవల్ల కలుగు మరణాపాయములనుండి యీ కంపెనీ పాలిసీలు అదనపు ప్రీమియము లేకుండ రక్షణ యొసంగును.

మరియు యీ కంపెనీ పాలిసీలవల్ల అదనపు ప్రీమియము లేకుండ ఏ. ఆర్. పి. తదితర పౌరరక్షణ కార్యములందు పాలిసీహోల్డర్లు పాల్గొన వచ్చును.

వివరాలకు హెడ్డాఫీసునకుగాని, లేక యీదిసువ బ్రాంచీలకుగాని వ్రాసుకొనుడు:

19, రామస్వామి వీధి,
త్యాగరాయనగర్, మద్రాసు.

జిల్లా బోర్డు బిల్డింగు కెంపెగౌడారోడ్డు, బెంగుళూరు సిటీ. | హుజూర్ రోడ్డు, కాలికట్. | ముసాహెబ్ మంజిల్ ఆబిడ్ రోడ్డు, హైదరాబాదు (డక్కన్).



గరుకురోడ్లపై పోవునపుడు నెమ్మదిగాపోవుటమంచిది—

పెంకుముక్కలు, గాజు పెంకులు మొదలయినవాటిని, వీలయినంతవరకు తప్పించిపోనివ్వవలెను. ఇందు శ్రద్ధవహించిన చోపెద్ద నష్టములుగుటకు అవకాశములతగ్గును.

గోప్పలు ఎక్కనియ్యకూడదు—

ఇటువంటివి తరుచుజరుగుచుండును. దీనివలన పైరుమడ్బుతగులును. అది పైరులమెత్త తనమువలనను, స్ప్రింగులవలనను, లోపలవున్న పరుపులవలననుదాని ఫలితము మనకంతగాకనబడదు. వీటివలన కలిగినపగుళ్లు చిన్న వయిన చోటగు చేయవచ్చును. కానివాటిని అసలుకలుగనీయకుండా జాగ్రత్తగా ఉండుటమంచిది.

బ్రేకులను జాగ్రత్తగా ఉపయోగింపుడు—

వీలయినట్లయిన, ముందు ఆ పవలసిన స్థలమును అకొని దాని వద్దకు మెల్లగావెళ్లుడు. ఇప్పటిన వీనకారులకు, ఎటువంటినేల పైనను చక్రములకు రాళము చేయగలబ్రేకులుకలవు. పోడినేలపై చక్రములను రాళము చేయునపుడు ఆ ఆస్థలములకు ఎక్కువ ఒత్తిడి కలుగును. పరీక్ష చేసిచూడగా 12 బ్రేకులవలన అంగుళములో 8 వ వంతురబ్బరుహరించిపోయినట్లతెలిసినది. దీనిఫలితముమోర్డ్ల మీదపడిన లడ్డీలను చూచినవిశదమగును. ఆముద్రల పైనన్నలని పదార్థము పైరుయొక్క రబ్బరే, పిండి అయినది.

ఎండలో ఉంచుట—

ఎక్కువ సూర్యకాంతివలనరబ్బరు హరించిపోవును. వీలయినంతవరకునీడను ఉంచినచో, ఉపరిభాగ భస్మముతగ్గును.

ఇండియా పైరు

I.T.-16

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras